జాతీయ దినపత్రిక
Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020

# ఉదయం న్యూస్

ఎడిటర్ : సి. శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :03 | సంచిక :302 | పేజీలు 8 | వెల : 5 | మంగళవారం 08 జూన్ 2025

జాతీయ దినపత్రిక
ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం
వాస్తవాల్లే వార్తలుగా వ్రాసే సత్తా ఉన్న దినపత్రిక

CELEBRATING 9 Years ANNIVERSARY

వార్షికోత్సవ ప్రత్యేక సంచిక

ప్రకటనదారులకు, పాఠకులకు మా నమస్సుమాంజలులు...

9వ వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేయుట గురించి పాఠకులారా!.. ఉదయం దినపత్రికను హృదయపూర్వకంగా అభిమానించినందుకు మేనేజ్‌మెంట్ మీకు అభినందనలు తెలియజేస్తుంది.

వాస్తవాలే వార్తలుగా మలుచుకొని నిజాన్ని ఇజంగా చేసుకొని నిరంతరం నూతన వరవడిలో పత్రికను మీ ముందుకు తెస్తున్నామన్నా విషయం మీకందరికీ తెలిసిందే.

పత్రిక నడవాలంటే ఆర్థిక మూలాలు ముఖ్యం. కావున మీరంతా వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనులు మంజూరు చేసి పత్రికాభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేయవలసిందిగా ఆకాంక్షిస్తున్నాము ....

మీ... ఉదయం దినపత్రిక ఎడిటర్

తారీఫ్

| | |
|---|---|
| బ్యాక్ కవర్ పేజీ మల్టీకలర్ : 50,000/- | బ్లాక్ & వైట్ పేజీ |
| ఇన్నర్ మల్టీకలర్ పేజీ : 20,000/- | బ్యాక్ పేజీ : 20,000/- |
| ఫ్రంట్ మల్టీకలర్ పేజీ : 70,000/- | ఇన్నర్ పేజీ : 20,000/- |
| | ఫ్రంట్ పేజీ : 30,000/- |

ప్రకటనదారులకు విజ్ఞప్తి...

గమనిక : సకాలంలో ప్రకటనల తాలుకా ఫోటోలు మరియు మెటీరియల్‌ను ఉదయం తెలుగు దినపత్రిక విలేకరులకు అందజేయవలసిందిగా కోరడమైనది.




# వ్యవసాయాభివృద్ధికి ఆదుకోవాలని వినతి

శివరాజ్ సింగ్‌తో అచ్చన్న భేటీ

గత జగన్ ప్రభుత్వం నిర్లక్ష్యంతో దెబ్బతిన్నామని వెల్లడి

జగన్ పరామర్శల పేర శాంతిభద్రతలకు విఘాతం

మీడియాతో అచ్చన్నాయుడు ఆరోపణలు

# ఆ విద్యార్థుల విషయంలో జగన్ నిర్లక్ష్యం వహించారు..

మీరైనా పట్టించుకోండి: వైఎస్ షర్మిల



కడప: వైఎస్సార్ ఆర్కిటెక్చర్ అండ్ ఆర్ట్స్ యూనివర్సిటీలో విద్యార్థులు చేపట్టిన ఆందోళనకు ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల మద్దతు తెలిపారు. సీవోఏ(కౌన్సిల్ ఆఫ్ ఆర్కిటెక్చర్) అనుమతులు లేకుండా విద్యార్థులను ఎలా తీసుకున్నారని వర్సిటీ యాజమాన్యాన్ని ప్రశ్నించారు. విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు."ఒక్కో విద్యార్థి రూ.15లక్షల మేర ఖర్చు పెట్టి చదివారు. ఐదేళ్ల కోర్సు పూర్తి చేసుకోబోతున్నారు. ఇలాంటి సమయంలో వాలిడేటెడ్ సర్టిఫికెట్ వస్తుందో లేదో తెలియదు. ఇది చాలా బాధాకరం. 2020లో యూనివర్సిటీని స్థాపించారు. అప్పుడు కౌన్సిల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ అనుమతి ఇవ్వలేదు. తొలి బ్యాచ్‌లో చేరికలకు ప్రభుత్వం మభ్యపెట్టింది. ఇప్పటి వరకు తొలి బ్యాచ్ ఎన్‌రోల్‌మెంట్ కాలేదు. ఇలా ఎలా విద్యార్థుల జీవితాలను ఫణంగా పెట్టారు. ఇది జగన్ మోహన్‌రెడ్డి, ఎంపీ అవినాశ్‌రెడ్డి నిర్లక్ష్యం. ఇక్కడ అనుమతులు లేవని తెలిసి ఎందుకు మౌనంగా ఉన్నారు?అధికారంలో ఉన్నప్పుడు అనుమతుల కోసం ఎందుకు ప్రయత్నాలు చేయలేదు? సీవోఏ దిల్లీలోనే ఉంటుంది కదా.. ఎంపీ అవినాశ్ ఎందుకు వారితో మాట్లాడలేదు?ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికారంలో ఉంది. గత ప్రభుత్వం చేసిన తప్పును సరిదిద్దాల్సిన బాధ్యత కూటమి ప్రభుత్వానికి లేదా? ఏడాదిగా సీవోఏ అనుమతులు కావాలని విద్యార్థులు పోరాటం చేస్తున్నారు. కేంద్రంలో భాజపా అధికారంలో ఉంది..

సీవోఏ దిల్లీలోనే ఉంది. కేంద్రప్రభుత్వాన్ని చేతుల్లో పెట్టుకొని ఈ చిన్న పనిని ఎందుకు పట్టించుకోట్లేదు? సర్టిఫికెట్ లేకుంటే విద్యార్థుల జీవితాలు ఏమవ్వాలి? చంద్రబాబు, పవన్, లోకేశ్ దీనికి సమాధానం చెప్పాలి.




# వైసాపి తీరును ప్రజల్లో ఎండగట్టండి

బ్లేడ్ బ్యాచ్, గంజాయి బ్యాచ్‌లను

ప్రోత్సహిస్తోన్న జగన్

రప్పా, రప్పా అంటే భయపడతామా?

నెల్లూరులో కర్యాకర్ల భేటీలో లేకేశ్ వెల్లడి

ఎక్కడికి వెళ్లిన మనుషలను చంపడమేనా పల్నాడుపర్యటనలో ముగ్గరుని పొట్టన పెట్టుకున్న జగన్ నెల్లూరుపర్యటనలో మండిపడ్డ మంత్రి లోకేశ్

దేశంలోనే ఎపి పాఠశాలలు ముందుండాలి విద్యలో నెంబర్‌వన్ చేయడమే నా లక్ష్యం అందుకే ఛాలెంజ్‌గా విద్యాశాఖను చేపట్టా విఆర్ స్కూల్ ప్రారంభోత్సవంతో మంత్రి లోకేశ్

# ఉత్సాహంగా 'సుపరిపాలనలో తొలి అడుగు'..



నక్కపల్లి: రాష్ట్ర వ్యాప్తంగా 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమం ఉత్సాహంగా సాగుతోంది. మంత్రులు, ఎమ్మెల్యేలు ఇంటింటికీ వెళ్లి, ప్రజా సమస్యలు తెలుసుకుంటున్నారు. ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరిస్తున్నారు. అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం దేవవరంలో హెూం మంత్రి అనిత పర్యటించారు. రాబోయే నాలుగేళ్లలో ప్రభుత్వం చేపట్టబోయే కార్యక్రమాలను గ్రామస్థులకు వివరించారు. విశాఖ జిల్లా భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు సింహాచలంలో 'తొలి అడుగు' కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వ పథకాలు అందని లబ్ధిదారులకు, అన్ని పథకాలు అందేలా చేస్తామని హామీ ఇచ్చారు.ప్రజల ఆలోచనలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వ పాలన సాగుతోందని ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ అన్నారు. తెనాలిలో నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. కడప జిల్లా లింగాల మండలంలో పర్యటించిన మంత్రి సవిత.. నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ బీటెక్ రవితో కలిసి ఇంటింటి ప్రచారం చేశారు. ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా? లేదా?అని ఆరా తీశారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు పథకం అమలు చేస్తామన్నారు. జమ్మలమడుగు మండలం గండికోట, కన్నెలూరులో మంత్రి బీసీ జనార్దన్ పర్యటించారు. ఇంటింటికీ తిరిగి కరపత్రాలు అందజేశారు. ఎన్నికల్లో జగన్ దారుణంగా ఓడిపోయినా.. 'రీకాల్ చంద్రబాబు' కార్యక్రమం చేపట్టడం సిగ్గు చేటని విమర్శించారు. వైకాపా ఇప్పటికే కాలగర్భంలో కలిసిపోయిందని ఎద్దేవా చేశారు.

# వనం పెంచితేనే మనం క్షేమంగా ఉంటాం

ప్రతి ఒక్కరూ రెండు మొక్కలు నాటాలి

వనమహోత్సవ కార్యక్రమంలో సిఎం రేవంత్ రెడ్డి




తల్లులు మొక్కలు నాటితే పిల్లలను చూసుకున్నట్లే జాగ్రత్తగా సంరక్షిస్తారని చెప్పారు. పిల్లలు కూడా తమ తల్లుల పేరు మీదుగా మొక్కలు నాటి రక్షించాలని పేర్కొన్నారు. మహిళా సంఘాలతో బస్సులు కొనుగోలు చేయించి..






# వల్లభనేని వంశీకి అస్వస్థత

గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి వ్యవహారంలో కీలక సాక్షి సత్యవర్ధన్ కిడ్నాప్ కేసులో ఈ ఏడాది ఫిబ్రవరి 13వ తేదీన వంశీని పోలీసులు అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. వంశీపై 11 కేసులు నమోదయ్యాయి. ఈ కేసుల్లో ఆయనకు బెయిల్ మంజూరయింది.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం

# వైసాపి తీరును ప్రజల్లో ఎండగట్టండి



నెల్లూరు: వైసీపీ తీరును ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు మంత్రి లోకేశ్ సూచించారు. బ్లేడ్ బ్యాచ్, గంజాయి బ్యాచ్‌ను జగన్ ప్రోత్సహిస్తున్నారని విమర్శించారు. వైఎస్సార్ హయాంలోనే 164 మంది కార్యకర్తలను చంపారని.. అప్పుడే భయపడలేదని.. రప్పా, రప్పాకు భయపడతామా? అని ప్రశ్నించారు. ప్రతిపక్షంలో ఉండగా చంద్రబాబు ఇంటి గేటుకు తాళ కట్టారని గుర్తుచేశారు. ప్రజాస్వామ్యంలో ఎవరికైనా తిరిగే హక్కు ఉందన్నారు. కానీ తిరగమంటే మనుషులను చంపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిబంధనలు పాటించమంటే ఎదురుదాడి చేస్తున్నారన్నారని మంత్రి లోకేష్ ఫైర్ అయ్యారు. తెలుగుదేశం పార్టీ గుండెచప్పుడు కార్యకర్త అని మంత్రి లోకేశ్ అన్నారు. కష్టకాలంలో పార్టీకి అండగా నిలబడ్డారని తెలిపారు. అంజిరెడ్డి తాత, మంజులా రెడ్డి, తోట చంద్రయ్య, చెన్నుపాటి గాంధీలే తనకు స్ఫూర్తి అని చెప్పుకొచ్చారు. కార్యకర్తల పోరాటాన్ని విస్మరించకూడదన్నారు. తనను అనేక విధాలుగా అవమానించారని.. 164 సీట్లతో రికార్డ్ బ్రేక్ చేశామన్నారు. దేశ చరిత్రలో 94 శాతం సీట్లు కూటమి కైవసం చేసుకుందని... ఇందుకు కారణం కార్యకర్తలే అని మంత్రి వెల్లడించారు. నియోజకవర్గ పర్యటనలో ముందుగా కార్యకర్తలను కలిసిన తర్వాతే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నా మన్నారు. కార్యకర్తల సమస్యలు తెలుసుకునేందుకే సమావేశాలు ఏర్పాటు- చేయడం జరుగుతోందన్నారు. ఏదైనా నిర్ణయంలో సమస్యలు ఉంటే వెనక్కి తీసుకునేందుకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు.

అధికారంలో ఉన్నా ప్రతిపక్షంలో ఉన్నట్లే వ్యవహరించాలని కార్యకర్తలకు మంత్రి లోకేష్ తెలిపారు. 'నేడు పోలీసులు మనకు సెల్యూట్ చేస్తున్నారు. ఇదే పోలీసులు మనం ప్రతిపక్షంలో ఉండగా ఇబ్బందులకు గురిచేశారని' పేర్కొన్నారు. 'నమ్ముకున్న సిద్ధాంతం కోసం పోరాడుతున్నా. ఒక్కసారి చంద్రబాబు నిర్ణయం తీసుకున్న తర్వాత తలవంచి పనిచేస్తా. పార్టీ ఫస్ట్, కార్యకర్తలు ఫస్ట్. కార్యకర్తలు అలక మానుకోవాలి. మన సమస్యలు కలిసికట్టుగా కూర్చొని మనమే పరిష్కరించుకోవాలి' అని లోకేష్ పిలుపునిచ్చారు. ఏడాదిలోనే కూటమి ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందన్నారు. తల్లికి వందనం, అన్నా క్యాంటీ-న్లు, దీపం పథకం కింద గ్యాస్ సిలిండర్, పెన్షన్లు అందజేస్తున్నట్లు- మంత్రి వెల్లడించారు. అలాగే డీఎస్సీ ద్వారా ఆగస్టు నాటికి ఉపాధ్యాయ నియామకాలు చేపడతామని ప్రకటించారు. ల్యాండ్ -టైట్లింగ్ యాక్ట్ రద్దు చేశామని, రూ.2వేల కోట్లతో రోడ్ల మరమ్మతులు చేపట్టామని చెప్పారు. టీసీఎస్, కాగ్నిజెంట్, రిఫైనరీ పరిశ్రమలు ఏపీకి వస్తున్నాయన్నారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకంలో సన్నబియ్యం, సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కిట్స్ అందిస్తున్నామని.. వీటన్నింటినీ ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు తెలిపారు. జగన్ రెడ్డి అహంకారం వల్లే 151 సీట్లు- 11 అయ్యాయనన్నారు. ప్రజలతో ఆప్యాయంగా మాట్లాడాలని... బాధ్యతగా పనిచేయాలని.. మార్పు కోసం, ప్రజలకు సేవ చేసేందుకు రాజకీయాల్లోకి వచ్చామని గుర్తుంచుకోవాలని కార్యకర్తలకు మంత్రి లోకష్ దిశానిర్దేశర చేశారు.

సమన్వయ సమావేశం అనంతరం దాదాపు 1,500 మందిని మంత్రి నారా లోకేష్ కలిశారు. వివిధ సమస్యలపై ప్రజలు, కార్యకర్తల నుంచి అర్జీలు స్వీకరించారు. సమస్యల పరిష్కరించి అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. ప్రతి ఒక్కరితో కలిసి ఫొటోలు దిగారు. ఈ కార్యక్రమంలో మంత్రి పి.నారాయణ, జిల్లా ఇంఛార్జ్ మంత్రి ఎన్ ఎండీ ఫరూఖ్, జిల్లా టీడీపీ అధ్యక్షుడు షేక్ అబ్దుల్ అజీజ్, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్సీలు భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, బీద రవిచంద్ర యాదవ్, నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, ఏపీ ఖాదీ అండ్ ఇండస్ట్రీస్ బోర్డు ఛైర్మన్ కేపీ చౌదరి, తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయాభివృద్ధికి ఆదుకోవాలని వినతి



న్యూఢిల్లీ:గత వైకాపా ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని పట్టించుకోలేదని మంత్రి అచ్చెన్నాయుడు మండిపడ్డారు. కేంద్ర పథకాలను సైతం గాలికి వదిలేసిందన్నారు. సోమవారం దిల్లీలో పర్యటించిన ఆయన.. కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌తో భేటీ- అయ్యారు. రాష్ట్రంలో వ్యవసాయ రంగానికి కేంద్రం నుంచి సహకారం కావాలని కోరారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. ఏపీలో దాదాపుగా 64 శాతం మంది వ్యవసాయం, వ్యవసాయ అనుబంధ రంగాలపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. అందుకు ప్రభుత్వాలు ఈ రంగానికి ప్రాధాన్యత ఇస్తున్నాయి. కానీ, గత వైకాపా ప్రభుత్వం మాత్రం వ్యవసాయరంగాన్ని పూర్తిగా గాలికి వదిలేసింది. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్యక్రమాలను కూడా వినియోగించుకోకపోవడం వల్ల రాష్ట్రంలో వ్యవసాయ రంగం కుదేలైంది. మళ్లీ దానిని గాడిన పెట్టాలంటే కేంద్రం సహకరించాలని కోరినట్లు అచ్చెన్నాయుడు తెలిపారు. ఈ సందర్భంగా వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌పై ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ శాఖ మంత్రి కె. అచ్చెన్నాయుడు మండిపడ్డారు. పరామర్శల పేరుతో వైఎస్ జగన్ అనుసరిస్తున్న వైఖరిని ఆయన తప్పు పట్టారు. మళ్లీ ఓదార్పు యాత్రలంటూ లా అండ్ ఆర్డర్ సమస్యలు తెచ్చే విధంగా చూస్తున్నారంటూ వైఎస్ జగన్‌పై నిప్పులు చెరిగారు. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ లేకుండా చేయాలనే ప్రయత్నం జగన్ చేస్తున్నారన్నారు. డ్రగ్స్, గంజాయి వాడే వారిని పరామర్శించడానికి వెళ్లి రాద్ధాంతం చేస్తున్నారని విమర్శించారు. ఎవరైనా చనిపోతే ఏడాది తర్వాత పరామర్శకు వెళ్తారా? అంటూ వైఎస్ జగన్ రెంటపాళ్ల పర్యటనపై ఆయన సందేహం వ్యక్తం చేశారు. ఒక్క ఏడాది పాలనలోనే ఆంధ్రప్రదేశ్‌లో రూ. 10 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించిన ఘనత సీఎం చంద్రబాబు నాయుడదని గుర్తు చేశారు. ప్రతి అంశంలో సీఎం చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహి ంచి.. రైతులతోపాటు- ప్రజలకు సహాయం చేస్తున్నారని వివరించారు. ఆ క్రమంలో పొగాకు కొనుగోలు చేస్తున్నామని.. అలాగే మామిడి రైతులకు సైతం సహాయం అందిస్తున్నామని పేర్కొన్నారు. అయితే బంగారు పాలెం వ్యవసాయ మార్కెట్ వెళు తున్నామని వైసీపీ నేతలు అంటున్నారని.. అక్కడికి వెళ్ళి ఏం చేస్తావంటూ ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్‌ను ఈ సందర్భంగా ఆయన సూటిగా ప్రశ్నించారు.

ఈ పర్యటన కోసం 800 బస్సులు, 2 వేల కార్లతోపాటు- ఏడు జిల్లాల నుంచి రైతులను తరలించేందుకు సన్నాహకాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుల పేర్లు చెప్పి లా అండ్ ఆర్డర్ లేదని ప్రపంచానికి తెలియజేసే నీచమైన ప్రయత్నానికి వైఎస్ జగన్ తెర తీశారన్నారు. రైతులను మార్కెట్‌కు తీసుకు వెళ్లాలని.. అంతేకానీ ఇలా సమస్యలు సృష్టించడం ఏమిటని వైఎస్ జగన్‌ను ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు సూటిగా ప్రశ్నించారు. ఇది బల ప్రదర్శన కాదో చెప్పాలంటూ వైఎస్ జగన్‌ను ఆయన డిమాండ్ చేశారు. శాంతి భద్రతల సమస్యలు సృష్టించేందుకు ఈ విధంగా వ్యవహరిస్తున్నారంటూ మండిపడ్డారు. గత ఐదేళ్లలో ప్రజల సమస్యలు ఒక్కటి కూడా వినలేదంటూ మాజీ సీఎం వైఎస్ జగన్ వైఖరిని నిలదీశారు. పార్టీ జెండా తీసే పరిస్థితి వచ్చే సరికి ఇవన్నీ చేస్తున్నారంటూ వైసీపీ అధినేతపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గుంటూరు మిర్చి రైతుల ధర్నాకు వెళ్లి.. మిర్చి బస్తాలు దొంగిలించారని విమర్శించారు. కూటమి సర్కార్ పాలనలో ప్రజలు ఆనందంగా ఉన్నారన్నారు. మంగళవారం మార్కెట్‌కు వచ్చే వైఎస్ జగన్‌ను నిలదీయాలని రైతులకు ఆయన పిలుపు నిచ్చారు.

# అబద్ధాలతో సిఎం కాలక్షేపం



హైదరాబాద్: సీఎం రేవంత్ రెడ్డి అన్నీ అబద్ధాలే మాట్లాడుతున్నారని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ మరోమారు విమర్శించారు. అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని చెప్పారని.. అవి చేయ లేదని చెప్పారు. సోమవారం తెలంగాణ భవన్‌లో ఉమ్మడి మెదక్ జిల్లాలకు చెందిన పలు పార్టీల నేతలు.. బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన అనంతరం కేటీఆర్ మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డికి కోతలు సరిపోవని.. కర్రు కాల్చి వాతలు పెట్టాలన్నారు. ఆ విధంగా మీరందరూ ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు.

గతంలో చాలా మంది ముఖ్యమంత్రులను చూశామని.. కానీ ఇలాంటి ముఖ్యమంత్రిని తాను చూడలేదంటూ రేవంత్ రెడ్డిని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డిది నోరా లేకుంటే మోరీనా అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల ముందు పీసీసీ అధ్యక్షుడిగా రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను ఈ సందర్భంగా ఆయన ప్రస్తావించారు. రుణ మాఫీ లేదు.. రైతు బంధు లేదంటూ రేవంత్ రెడ్డిపై మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డికి పాలన చేతకావడం లేదని ఎద్దేవా చేశారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో 100 సీట్లు- గెలుస్తామని సీఎం రేవంత్ రెడ్డి అంటు-న్నారని.. అందుకే వందనా నీ బొందనా అని తాను స్పందించానని కేటీ-ఆర్ చెప్పారు. ఇది కోతల ప్రభుత్వమంటూ రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని అభివర్ణించారు. తెలంగాణ సీఎంగా రేవంత్ రెడ్డి ఆ కుర్చీలో కూర్చున్నారంటేనే.. అందుకు కేసీఆరే కారణమన్నారు. కేసీఆర్, టీఆర్ఎస్ లేకపోతే.. గులాబీ జెండా ఎగరకుంటే.. తెలంగాణ వస్తుండేనా అని కేటీ-ఆర్ ప్రశ్నించారు. ఆ విషయం రేవంత్ రెడ్డికి తెలియదా అంటూ సందేహం వ్యక్తం చేశారు. పదేళ్ల పాటు- తాము సైతం అధికారంలో ఉన్నామన్నారు. కానీ తాము ఈ విధంగా ఎగిరెగిరి పడలేదన్నారు. రేవంత్ రెడ్డి పాలనలో ఆరాచకాలను ఈ సందర్భంగా కేటీఆర్ వివరించారు. ఇదేనా ఇందిరమ్మ రాజ్యం అంటూ సీఎం రేవంత్ రెడ్డిని కేటీ-ఆర్ సూటిగా ప్రశ్నించారు. సిద్దిపేట అంటే పందులు గుర్తుకు వచ్చేవి.. మెదక్ అంటే గాడిదలు గుర్తుకు వస్తాయని హరీష్ రావు చెప్పారు.. సిద్దిపేటలో పందులు మాయం అయ్యాయి కానీ మెదక్‌లో మాత్రం ఇంకా కొన్ని గాడిదలు ఉన్నాయి.. వాటి సంగతిని బీఆర్ఎస్ కార్యకర్తలు చూసుకుంటారు.. రేవంత్ రెడ్డికి కర్రు కాల్చి వాత పెట్టాల్సిన సమయం వచ్చింది. రేవంత్ రెడ్డి లాంటి లేకి ముఖ్యమంత్రిని ఇప్పటివరకు చూడలేదు.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని గ్రామాల్లో తిడుతున్న తిట్లు- ఇప్పటిదాకా చరిత్రలో ఏ ముఖ్యమంత్రిని తిట్టలేదు.

# గ్రూప్-1 పై వాదనలు పూర్తి

హైదరాబాద్: తెలంగాణ గ్రూప్-1 మూల్యాంకనంలో అక్రమాలు చోటు చేసుకున్నాయంటూ దాఖలైన పిటిషన్లపై హైకోర్టులో వాదనలు ముగిశాయి. సుదీర్ఘ వాదనల అనంతరం న్యాయస్థానం తీర్పును రిజర్వ్ చేసింది. మెయిన్స్ పత్రాలు పునఃమూల్యాంకనం చేయాలని పిటిషనర్లు కోరారు. లేదంటే మళ్లీ పరీక్షలు నిర్వహించేలా ఆదేశాలు జారీ చేయాలని కోర్టుకు విజ్ఞప్తి చేశారు. మరోవైపు గతంలో గ్రూప్-1 నియామకాలపై న్యాయమూర్తి జస్టిస్ రాజేశ్వరరావు స్టే ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ స్టేను ఎత్తివేయాలని కోరుతూ ఉద్యోగాలకు ఎంపి-కై-న కొందరు అభ్యర్థులు పిటిషన్లు దాఖలు చేశారు.

# వల్లభనేని వంశీకి అస్వస్థత

విజయవాడ: వైసీపీ నేత, గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ అస్వస్థతకు గురయ్యారు. దీంతో ఆయన్ని కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించారు. సోమవారం ఆయన కోర్టుకు హాజరయ్యారు. అనంతరం శ్వాస తీసుకోవడంలో వంశీ ఇబ్బంది పడ్డారు. ఈ విషయాన్ని గుర్తించిన కుటు-ంబ సభ్యులు, సన్నిహితులు వెంటనే ఆయన్ని విజయవాడలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం వంశీకి వైద్యులు చికిత్స అందిస్తున్నారు. ఆయన ఆరోగ్యం ప్రస్తుతం నిలకడగా ఉందని వైద్యులు వెల్లడించినట్లు- తెలుస్తుంది. మరికొద్ది రోజుల పాటు- ఆయనకు చికిత్స అందించాల్సి ఉంటు-ందని వంశీ కుటు-ంబ సభ్యులకు వైద్యులు స్పష్టం చేసినట్లు- సమాచారం. అయితే ఈ అంశంపై వైద్యులు అధికారిక ప్రకటన చేయాల్సి ఉంది. గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి వ్యవహారంలో కీలక సాక్షి సత్యవర్ధన్ కిడ్నాప్ కేసులో ఈ ఏడాది ఫిబ్రవరి 13వ తేదీన వంశీని పోలీసులు అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. వంశీపై 11 కేసులు నమోదయ్యాయి. ఈ కేసుల్లో ఆయనకు బెయిల్ మంజూరయింది. దీంతో 137 రోజుల తర్వాత వల్లభనేని వంశీ ఇటీ-వల జైలు నుంచి విడుదలయ్యారు. అదీకాక అక్రమ మైనింగ్ కేసులో వంశీకి ఏపీ హైకోర్టు బెయిల్ ఇచ్చింది. ఈ అంశంపై ఏపీ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఇరు వర్గాల వాదనలను సుప్రీంకోర్టు విని.. హైకోర్టు తీర్పును సమర్థించింది. ఇక నకిలీ ఇళ్ల పట్టాల కేసులో సైతం వంశీకి కోర్టు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. రూ. లక్ష నగదు, ఇద్దరు వ్యక్తుల షూరిటీ-తోపాటు- వారానికి రెండు సార్లు పోలీస్ స్టేషన్‌కు రావాలంటూ వంశీకి కోర్టు కండిషన్ బెయిల్ మంజూరు చేసిన సంగతి తెలిసిందే.

# పేదల సంక్షేమం లక్ష్యంగా పథకాలు

నిజామాబాద్: తెలంగాణ లో అమలు చేస్తున్న పథకాలు దేశానికే ఆదర్శమని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. ఈ పథకాలు పేదలకు చేరడంతో వారి జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయని అన్నారు. గతంలో లాగా కాకుండా పేదలకు నేరుగా పథకాలు అందుతున్నాయని అన్నారు. నిజామాబాద్ జిల్లా కామారెడ్డి జుక్కల్ నియోజక వర్గంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన..పక్కనే కేసీఆర్ ఫార్మ్ హౌస్ ఉన్నా ఈ ప్రాంతం అభివృద్ధి జరగలేదని విమర్శించారు. డబుల్ బెడ్ రూంలు..దళితుణ్ణి సీఎం చేస్తానని నమ్మించి కేసీఆర్ పదేళ్లు మోసం చేశారని ఫైర్ అయ్యారు. సొంత కుటుంబం బాగు చూసుకున్న కెసిఆర్,ప్రజల బాగోగులను విస్మరించారని అన్నారు. ఉద్యోగాలు ఇస్తానన్న కేసీఆర్ గత పదేళ్లు.. తన కుటుంబ సభ్యులకు మాత్రమే కొలువులు ఇచ్చుకున్నారని అన్నారు. రేవంత్ నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ సంవత్సరంలోపే 60 వేల ఉద్యోగాలు ఇచ్చింది. రానున్న రెండేళ్లలో 2 లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మిస్తాం. తెలంగాణ స్కింలు దేశానికి ఆదర్శం. హరీష్ రావువి తప్పుడు ప్రచారాలు. ఇది పేదల ప్రభుత్వం అన్నారు. వెనుకబడ్డ జుక్కల్ నియోజక వర్గాన్ని అభివృద్ధి చేస్తాం. జుక్కల్ నియోజక వర్గంలో రూ.165 కోట్లతో పూర్తి స్థాయి రోడ్లు నిర్మిస్తాం. వెనుకబడ్డ జుక్కల్ నియోజక వర్గం అభివృద్ధి అయితేనే నిజమైన అభివృద్ధి జరిగినట్లు అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి భాగోలేకపోయినా అభివృద్ధి పనులు చేస్తున్నాం. విద్యా, వైద్యంపై దృష్టిపెట్టాం. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమం కోసం పని చేస్తుంది. సీఎం రేవంత్, మంత్రి ఉత్తమ్ సహకారంతో లెండి, నాగమడుగు ప్రాజెక్టుల పనులు పూర్తి చేస్తాం. 9 రోజుల్లో 9 వేల కోట్ల రైతు భరోసా ఇచ్చాం. నియోజక వర్గంలో వారం రోజుల్లో రూ. 20 కోట్ల వ్యయంతో 6 సబ్ స్టేషన్లు మంజూరు చేస్తామని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చెప్పారు. బిఆర్ఎస్ నేతలు విమర్శలుమానాలని లేకుంటే ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయమని అన్నారు. అదేపనిగా విమర్శలు చేస్తే వారి అరాచకాలు ప్రజలు మరచిపోరని అన్నారు. అందుకే వారు ఎంత తక్కువగా మాట్లాడితే అంత మంచిదన్నారు.

# తెలంగాణ ఐసెట్ ఫలితాలు విడుదల

హైదరాబాద్:తెలంగాణలో ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించిన ఐసెట్ ఫలితాలు విడుదలయ్యాయి. 2025-26 విద్యా సంవత్సరంలో ప్రవేశాలకు జూన్ 8, 9 తేదీల్లో నిర్వహించిన ఈ పరీక్షకు సంబంధించి ఇటీవల కీ విడుదల చేసిన అధికారులు.. తాజాగా ఫలితాలను అందుబాటులోకి తీసుకొచ్చారు. విద్యార్థులు తమ హాల్‌టికెట్ నంబర్ ఎంటర్ చేసి తాము సాధించిన మార్కులు, ర్యాంక్‌లను తెలుసుకోవచ్చు. తెలంగాణ ఐసెట్ పరీక్షకు మొత్తంగా 71,746 మంది దరఖాస్తు చేయగా.. 64,938మంది హాజరయ్యారు. వీరిలో 58,985మంది (90.83శాతం) అర్హత సాధించినట్లు- అధికారులు వెల్లడించారు. క్వాలిఫై అయిన వారిలో 30,989 మంది అమ్మాయిలు ఉండగా.. 27,998 మంది అబ్బాయిలు ఉన్నారు.

# వనం పెంచితేనే మనం క్షేమంగా ఉంటాం



హైదరాబాద్: ప్రతి ఒక్కరూ విధిగా రెండు మొక్కలు నాటాలని, తల్లిలా వాటిని కాపాడడం వల్ల రాష్ట్రం పచ్చదనం సంతరించుకుంటుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. వనం పెంచితేనే మనం క్షేమంగా ఉండగలుగుతామని చెప్పారు. రాజేంద్రనగర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం బొటానికల్ గార్డెన్స్‌లో రుద్రాక్ష మొక్కనాటి వనమహోత్సవం కార్యక్రమాన్ని సిఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ రెండు మొక్కల చొప్పున నాటి వాటిని సంరక్షించాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. ప్రధానంగా తల్లులు మొక్కలు నాటితే తమ పిల్లలను చూసుకున్నట్లే జాగ్రత్తగా చూసుకుంటారని చెప్పారు. పిల్లలు కూడా తమ తల్లుల పేరుమీద మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దే కార్యక్రమం చేపట్టామని తెలిపారు. వెనుకబడిన తరగతులకు మహిళలను ఆర్థికంగా ఎదగడమే తమ లక్ష్యమన్నారు. మహిళలు ఆర్థికంగా రాణిస్తేనే వారికి ఇంటితోపాటు రాష్ట్రంలో, దేశంలో ప్రాధాన్యత ఉంటుందని వెల్లడించారు. వారు ఆత్మ గౌరవంతో రాణిస్తే రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. ఈ క్రమంలో రాష్ట్రంలో ప్రతి తల్లి తమ ఇంట్లో రెండు మొక్కలు పెంచాలని సీఎం రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. వనం పెంచితేనే మనం క్షేమంగా ఉంటామన్నారు. తల్లులు మొక్కలు నాటితే పిల్లలను చూసుకున్నట్లే జాగ్రత్తగా సంరక్షిస్తారని చెప్పారు. పిల్లలు కూడా తమ తల్లుల పేరు మీదుగా మొక్కలు నాటి రక్షించాలని పేర్కొన్నారు. మహిళా సంఘాలతో బస్సులు కొనుగోలు చేయించి.. ఆర్టీసీలో అద్దెకు తీసుకున్నాం. స్వయం సహాయక సంఘాల్లో కోటి మందిని చేర్చాలని లక్ష్యం పెట్టుకున్నాం. ఒకప్పుడు సోలార్ పవర్ ప్రాజెక్టులు అంబానీ, అదానీ వంటి వారే ఏర్పాటు చేసేవారు. రాష్ట్రంలో మహిళలు ఈ ప్రాజెక్టులు ఏర్పాటు చేసే అవకాశం కల్పిస్తున్నాం. భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం మహిళలను చిన్నచూపు చూసింది. ఐదేళ్ల పాటు రాష్ట్ర మంత్రివర్గంలో ఒక్క మహిళకు కూడా చోటు- ఇవ్వలేదు. రాజీవ్‌గాంధీ తెచ్చిన మహిళా రిజర్వేషన్ల బిల్లు వల్లే మహిళలు అవకాశాలు అందిపుచ్చు కుంటున్నారని అన్నారు. భవిష్యత్తులో వారికి ఎమ్మెల్యే టికెట్లు ఇచ్చి గెలిపించే బాధ్యత కూడా తీసుకుంటామని రేవంత్‌రెడ్డి తెలిపారు. జీవ వైవిధ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందని మంత్రి కొండా సురేఖ అన్నారు. మొక్కలు నాటి వాటిని రక్షిస్తేనే మానవాళికి మనుగడ ఉంటుందని చెప్పారు. దీంతో తర్వాత తరాలకు కూడా ఉపయోగం ఉంటు-ందని తెలిపారు. వన మహోత్సవాన్ని ఒక ఉద్యమంలా ముందుకు తీసుకెళ్లాలని కోరారు. కార్యక్రమంలో మంత్రి కొండ సురేఖ, స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, నాగర్ కర్నూల్‌ఎంపీ మల్లు రవి తదితరులు పాల్గొని మొక్కలు నాటారు. యూనివర్సిటీలోని అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని ఇతర ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున మహిళలను తరలించారు.

# ఢిల్లీ పర్యటనలో బిజీగా సిఎం

న్యూఢిల్లీ: ఢిల్లీ పర్యటనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బిజీబిజీగా ఉన్నారు. కేంద్ర క్రీడలు, కార్మికశాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయతో ముఖ్యమంత్రి భేటీ అయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన పలు అభివృద్ధి అంశాలపై చర్చించారు. తెలంగాణలో క్రీడా యూనివర్సిటీ-, ఖేలో ఇండియాపై చర్చించినట్లు- సమాచారం. తెలంగాణ వేదికగా అనేక క్రీడలు నిర్వహించాలని కేంద్ర క్రీడా శాఖ మంత్రికి వినతి చేశారు. రాష్ట్రంలో క్రీడలకు ఏ విధంగా ప్రాచుర్యం కల్పిస్తున్నామనే విషయాన్ని తెలిపారు. క్రీడలు సంబంధించి అనేక స్టేడియంలతో పాటు వివిధ రకాల ఏర్పాట్లు- చేస్తున్నట్లు- కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. గతంలో కూడా పలు అంశాలపై కేంద్రమంత్రికి ముఖ్యమంత్రి పలు వినతి పత్రాలను అందజేశారు. జాతీయ, అంతర్జాతీయ క్రీడల నిర్వహణకు తెలంగాణలో మౌలికంగా వసతులు ఉన్నాయని.. అలాగే 2002- 2003లో జరిగి ఏషియన్ గేమ్స్‌కు సంబంధించి ఆనాడు ఏ విధంగా హైదరాబాద్ వేదికగా మారిందనే విషయాన్ని కేంద్రమంత్రికి తెలియజేశారు. క్రీడా పరంగా రాష్ట్రాన్ని ఏ విధంగా ముందుకు తీసుకెళ్తున్నామనే విషయాన్ని కేంద్రమంత్రి మన్సుఖ్ మాండవీయకు సీఎం వివరించినట్లు- తెలుస్తోంది. ఈ సమావేశంలో ఢిల్లీలోని తెలంగాణ భవన్ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి జితేందర్ రెడ్డి, ఎంపీలు మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి పలువురు అధికారులు పాల్గొన్నారు. ఈ సమావేశం అనంతరం మరికొంత మంది కేంద్ర మంత్రులతో కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశం అవనున్నట్లు- తెలుస్తోంది.

# హిమాచల్‌లో తగ్గని వరద ఉధృతి

## వరదనీటిలో మునిగిన సహకార బ్యాంక్

సిమ్లా: హిమాచల్ ప్రదేశ్‌ను వరదలు ముంచెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆ రాష్ట్ర సహకార బ్యాంకు నీట మునిగింది. దీంతో లక్షల్లో నగదు, లాకర్లలో దాచిన నగలు, విలువైన పత్రాలు పాడైనట్లు భావిస్తున్నారు. దీంతో కోట్లలో నష్టం జరిగినట్లు- అంచనా వేస్తున్నారు. మండి జిల్లాలోని తునాగ్‌లో హిమాచల్ ప్రదేశ్ రాష్ట్ర సహకార బ్యాంకు చాలా ప్రసిద్ధి. సమీపంలోని పట్టణాలకు చెందిన వందలాది మంది వ్యాపారులు, వేలాది మంది ఖాతాదారులు తమ డబ్బును ఈ బ్యాంకులో డిపాజిట్ చేస్తుంటారు. నగదుతోపాటు- నగలు, విలువైన పత్రాలను బ్యాంకు లాకర్లలో దాచుకున్నారు. కాగా, జూన్ 20 నుంచి జూలై 6 వరకు హిమాచల్ ప్రదేశ్‌లో భారీ వర్షాలు కురిశాయి. ఈ నేపథ్యంలో ఆ రాష్ట్రాన్ని 23 ఆకస్మిక వరదలు ముంచెత్తాయి. వర్షాలు, వరదలకు మండి జిల్లా అతలాకుతలమైంది. ఈ నేపథ్యంలో తునాగ్ మార్కెట్ ప్రాంతంలోని రెండతస్తుల బిల్డింగ్‌లో ఉన్న రాష్ట్ర సహకార బ్యాంకు వరద నీటిలో పూర్తిగా మునిగిపోయింది. నీటి ప్రవాహం ఉధృతికి ఒక షట్టర్ పైకి లేచింది. మరో రెండు షట్టర్‌లు వంకరపోయాయి.

## జూబ్లీహిల్ గెలుపు కోసం కృషి చేస్తాం: బిజెపిచీఫ్

హైదరాబాద్: జూబ్లీహిల్స్ ఉపఎన్నిక తమకు సవాల్ లాంటిదని భాజపా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు అన్నారు. అయితే ఇక్కడ గెలుపు లక్ష్యంఆ తమ వ్యూహాలు ఉంటాయని అన్నారు. బలమైన ప్రతిపక్షం ఉంటే ఉపఎన్నికల్లో అధికార పార్టీ గెలవదన్నారు. గతంలో స్థానిక సంస్థల ఎన్నికలపై భాజపా ఫోకస్ చేయలేదని చెప్పారు. ఈసారి దృష్టి సారిస్తామని.. 25 రోజుల్లో పూర్తిస్థాయి రాష్ట్ర కమిటీని ప్రకటిస్తామని తెలిపారు. రాష్ట్ర కమిటీ కూర్పుపై ముఖ్య నేతలతో చర్చిస్తామని చెప్పారు. అందులో అన్ని సామాజికవర్గాలకు ప్రాధాన్యత ఇస్తామన్నారు. భాజపాలో వర్గాలేమీ లేవని.. అందరం పార్టీ లైన్‌లో కలిసికట్టుగా వెళ్తామని వివరించారు. జూబ్లీహిల్స్‌లో బలమైన అభ్యర్థిని రంగంఒలకి దింపుతామని అన్నారు. ఎట్టి పరిస్తితుల్లోనూ గెలుపు లక్ష్యంగాపనిచేస్తామని అన్నారు.

# జూలై 9 న సమ్మెను జయప్రదం చేయండి

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



బద్వేల్ ఆవాజ్ కార్యాలయం నందు ఆవాజ్ కమిటీ సమావేశం ఆదివారం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ఆవాజ్ కమిటీ జిల్లా అధ్యక్షులు పి చాంద్ భాష ,బద్వేలు పట్టణ ఆవాజ్ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు ఎస్ అబ్దుల్ సత్తార్ ,ఎస్,అన్వర్ భాషలు మాట్లాడుతూ జూలై 9వ తేదీన కార్మికుల హక్కుల కోసం దేశవ్యాప్తంగా సమ్మె నిర్వహిస్తున్నారు ఈ సమ్మెకు ఆవాజ్ కమిటీ సంపూర్ణ మద్దతు తెలపడం జరిగింది, కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలన్నారు కార్మికులు ప్రాణ త్యాగాలతో పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను కాల రాస్తున్నారు నాలుగు లేబర్ కోడ్ లను తీసుకొచ్చి బడా కంపెనీల యాజమాన్యాలను అనుకూలంగా చట్టాలను మారుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు కార్మికుల శ్రమ దోపిడిని దోచుకు తినే విధంగా చట్టాలను మారుస్తున్నారు ఇది ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని తెలిపారు ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేసి దేశంలో ఉన్న ప్రభుత్వ ఆస్తులన్నీ అదాని ,అంబానీ లాంటి కుబేరులకు కట్టబెట్టాలని చూస్తున్నారని తెలిపారు కేంద్ర ప్రభుత్వం పనిగంటలు 12 గంటలకు పెంచి రాష్ట్ర ప్రభుత్వం 10 గంటలు పెంచి కార్మికులకు జీతాలు పెంచకుండా శ్రమ దోపిడీ చేస్తున్నారు అని అన్నారు కార్మికులు పోరాటాలు ఉద్యమాలు చేయకుండా కార్మికుల హక్కులను అనగదొక్కడానికి బిజెపి ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చారు ఈ నాలుగు కోడ్ లను రద్దు చేయాలన్నారు కార్మికుల హక్కుల కోసం దేశవ్యాప్తంగా జూలై 9వ తేదీ జరుగు సమ్మెను కార్మికులు , కర్షకులు ,ప్రజాసంఘాల నాయకులు మేధావులు ,కళాకారులు మేధావులు ప్రతి ఒక్కరూ సమ్మెలో పాల్గొని సమ్మెను జయప్రదం

చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఆవాజ్ నాయకులు రహీం ,కేబి రసూల్ ,అల్లా బకాష్ ,ఖాజా గౌస్, అబ్దుల్లా , హనీఫ్ తదితరులు పాల్గొన్నారు

# మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి-ఏఐటీయూసీ

**కనీస వేతనం 35 వేల రూపాయలు ఇవ్వాలి,**

**ఏఐటియుసి బద్వేల్ పట్టణ ప్రధాన కార్యదర్శి ఇర్ల నాగేష్,**

**బద్వేల్ ఉదయం ప్రతినిధి**



రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ఏఐటియుసి ఇచ్చిన పిలుపులో మేరకు. ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ గురయ్యా అధ్యక్షతన మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది . ఈ ధర్నాని ఉద్దేశించి ఏఐటీయూసీ బద్వేల్ పట్టణ ప్రధాన కార్యదర్శి ఇర్ల నాగేష్ మాట్లాడుతూ. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సర కాలం అవుతున్న ఇంతవరకు మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన హామీని ఏ ఒక్కటి కూడా నెరవేర్చలేదని గత ప్రభుత్వంలో విభజించు పాలించు అనే విధంగా పారిశుద్ధ్య కార్మికులకు ఒక రకమైన వేతనం ఇంజనీరింగ్ విభాగంలో పనిచేస్తున్న కార్మికులకు ఇంకొక విధంగా ఇచ్చారు అయితే ఉన్నటువంటి కార్మికులు అందరూ కూడా మున్సిపాలిటీని నమ్ముకుని పని చేస్తా అన్నారు ఈరోజు నిత్యవసర వస్తువుల ధరలు అనుకూలంగా

కూడా వేతనాలు ఇవ్వకపోవడం సిగ్గుచేటని వారు అన్నారు రాష్ట్రంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు మున్సిపాలిటీలో పనిచేస్తున్న ప్రతి కార్మికుడికి అందించాలని అలాగే మున్సిపాలిటీలో పనిచేస్తున్న ప్రతి కార్మికుడ్ని పర్మినెంట్ చేయాలని వారు డిమాండ్ చేశారు ఈనెల 11వ తేదీన కలెక్టరేట్ కార్యాలయం ఎదుట జరగబోయే ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వారు కార్మికులకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు నరసింహులు శ్రీనివాసరాజు ఆదినారాయణ వెంకట్ రెడ్డి ఆదినారాయణ రెడ్డి దేవా శ్రీనివాసులు నరసయ్య బాబి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు,

# రాబోవు రోజుల్లో బి.ఆర్.ఎస్ పార్టీలోకి ప్రవాహంలా చేరికలు.

**ఉదయం న్యూస్ వనపర్తి**



కె.సి.ఆర్ మరోసారి ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్న ప్రజలు.కాంగ్రెస్ పార్టీకి చెంపపెట్టులాగా స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలి.యువ నాయకులు ఎరువ.సాయిప్రసాద్ యాదవ్ ను పార్టీలోకి ఆహ్వానించిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి . సింగిరెడ్డి.నిరంజన్ రెడ్డి .మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి సమక్షంలో యువనాయకులు సాయిప్రసాద్ యాదవ్ వివిధ గ్రామాల నుండి 200మంది బి.జె.పి,కాంగ్రెస్ పార్టీల మరియు తన అనుచరులతో భారీ ర్యాలీతో పట్టణములో చింతల హనుమాన్ దేవాలయం నుండి గాంధీచౌక్,అంబేద్కర్ చౌరస్తా,రాజీవ్ చౌరస్తా,వివేకానంద చౌరస్తా,భగీరథ చౌరస్తా మీదుగా జిల్లా పార్టీ కార్యాలయం చేరుకొని నిరంజన్ రెడ్డి కి శాలువ, బొకే ఇచ్చి పార్టీలో చేరారు. నిరంజన్ రెడ్డి సాయిప్రసాద్ కి యువకుల కేరింతలు,నినాదాల మధ్య కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తాము కాంగ్రెస్ పార్టీ అని చెప్పుకోలేని దుస్థితి ఏర్పడ్డదని అన్నారు.ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజలను హరిగోస పెడుతున్నారని ప్రజలు ప్రభుత్వం పట్ల తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. రైతు భరోసా 15000ఇస్తామని ఎగ్గొటారు ఆసరా పింఛన్లు 4000ఇస్తామని ఎగ్గొటారు. కళ్యాణ లక్ష్మితో పాటు తులం బంగారం ఇస్తామని ఎగ్గొటారు.మహిళలకు 2500ఇస్తామని ఎగ్గొటారు ధాన్యంపై క్వింటాలుకు బోనస్ 500ఇస్తామని ఎగ్గొటారు అని ఎద్దేవా చేశారు. ఇందిరమ్మ ఇళ్లకు ఎన్నో ఆంక్షలు పెట్టి ఎగ్గొట్టే పని చేస్తున్నారని,మన హయాములో నియోజకవర్గంలో 3250డబల్ బెడ్ రూమ్స్ కట్టించామని నాయకులు,కార్యకర్తలు ప్రజలకు వివరించి బి.ఆర్.ఎస్ అభ్యర్థులను గెలిపించాలని అభ్యర్థించాలని అన్నారు. సాయిప్రసాద్ తోపాటు చేరిన నాయకులు,కార్యకర్తలను పార్టీ ఆదరిస్తుందని కష్టపడి పనిచేసేవారికి భవిష్యత్తు ఉంటుందని భరోసా కల్పించారు. సాయి ప్రసాద్ మాట్లాడుతూ నన్ను పార్టీలోకి ఆహ్వానించిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి కి కృతజ్ఞతలు అని నియోజక వర్గాన్నీ నిరంజన్ రెడ్డి బి.ఆర్.ఎస్ పార్టీ అభివృద్ధి చేస్తుందని నమ్మి పార్టీలో చేరానని శక్తిమేరకు పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమములో

జిల్లా పార్టీ అధ్యక్షుడు గట్టు యాదవ్,జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్,మండల పార్టీ అధ్యక్షులు కే.మాణిక్యం,జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్,కురుమూర్తి యాదవ్,సింగిల్ విండో అధ్యక్షులు రఘువర్ధన్ రెడ్డి,మాజీ సర్పంచ్ భాను ప్రకాష్ రావు,నాయకులు మాధవ్ రెడ్డి,రవిప్రకాష్ రెడ్డి,డేగ.మహేశ్వర్ రెడ్డి,శ్రీనివాస్ పూర్ నరసింహ,సుదర్శన్ రెడ్డి,చిట్యాల.రాము, ఇమ్రాన్,మాజీ కౌన్సిలర్స్ నాగన్న యాదవ్,ప్రేమ్ నాథ్ రెడ్డి,కుమార్ యాదవ్,మాజీ సర్పంచ్ గోపాల్ నాయక్,సయ్యద్.జమీల్,మునికుమార్,సేనాపతి,పి.సురేష్,నాగేంద్రం,సత్యం, హర్షవర్ధన్ రెడ్డి, వెంకటేష్, వెంకటేష్ నాయక్,తదితరులు పాల్గొన్నారు.

# పుష్పగిరి చిత్రాలు స్థలం సూక్ష్మం... చరిత్ర ఘనం......!

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



కడప జిల్లా వల్లూరు మండలంలోని అత్యంత ప్రసిద్ధి చెందిన దక్షిణ కాశీ ,పంచ నది క్షేత్రం పుష్పగిరి శ్రీ లక్ష్మీచెన్నకేశవ స్వామి ఆలయ రాతి గోడపై సూక్ష్మమైన స్థలంలో ఘనమైన చరిత్రను వివరించే విధంగా కుడ్య శిల్పాలను ఆనాటి శిల్పులు అద్భుతంగా చెక్కారని రచయిత, చరిత్రకారుడు బొమ్మిశెట్టి రమేష్ ఆదివారం అన్నారు..ఈ కుడ్య శిల్పంలో రెండు ప్రధాన స్తంభాలు ఉన్నాయన్నారు. స్తంభాల మధ్యలో విష్ణుమూర్తి బహు సుందరంగా నిలబడి కానవస్తున్నాడని చెప్పారు. కుడివైపు చేతులలో సుదర్శన చక్రం ,గద (కౌమోదకి)ను ధరించి సుందరంగా ఉన్నట్లు వివరించారు. సుదర్శన చక్రం రక్షణకు ప్రతీకని, ఇది శక్తి ,సామర్థ్యాలను సూచిస్తుందని చెప్పారు. గద (కౌమోదకి) శక్తి, బలానికి ప్రతీకని వెల్లడించారు.ఎడమ వైపు చేతుల్లో శంకువు (పాంచ జన్య) ఇది సృష్టికి ప్రతీకని ,ధ్వనిని సూచిస్తుందని తెలిపారు. పద్మం స్వచ్ఛత ,,అందానికి ప్రతీకని వెల్లడించారు.విష్ణుమూర్తికి క్రింది భాగంలో పార్శ్వ భాగాలలో ద్వార పాలకులు ఉన్నారని ఆయన చెప్పారు. విష్ణుమూర్తికి కిందగా అద్భుతమైన సింహాన్ని చిత్రీకరించారని వివరించారు.

# నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలి- సి.ఐ.టి.యు

**బేతంచర్ల, ఉదయం న్యూస్:**




జూలై 9 న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో పాత బస్టాండ్ నుండి కొత్త బస్టాండ్ వరకు సిఐటియు పట్టణ నాయకులు రామాంజనేయులు ఆధ్వర్యంలో సోమవారం ర్యాలీ నిర్వహించారు. అనంతరం సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎల్లయ్య, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సుబ్బరాయుడు, సిఐటియు పట్టణ నాయకులు వైబి వెంకటేశ్వర్లు, ఖాజా లు మాట్లాడుతూ కనీసం కార్మిక సంఘాలతో కూడా చర్చించకుండా చట్టాలకు సవరణలను రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించడం దుర్మార్గమని వీటిని సిఐటియు వ్యతిరేకిస్తుందని వారన్నారు. బ్రిటిష్ కాలంలోలా మరల కార్మిక వర్గాన్ని కట్టు బానిసలుగా చేయడానికి రాష్ట్ర ప్రభుత్వ దిగజారిందని, ఎనిమిది గంటల పని విధానాన్ని దుర్వినియోగం చేయడానికి ఈ మార్పులు చేపడ్డాయని వారు విమర్శించారు. నిరుద్యోగంతో ఒకవైపు యువత అట్టడుగుతుంటే కొత్తవారికి పని కల్పించడం మాని కార్మికులతో ఓటి చేయించాలనుకోవడం కార్మికులను మరింత పిప్పి చేయడానికే ఈ ప్రభుత్వాలు పూనుకున్నాయని వారన్నారు. యాజమానులు తమ వ్యాపారాలను తేలిగ్గా చేసుకునేందుకే ఈ మార్పులు తెస్తున్నామని కేంద్రం రాష్ట్ర పాలకులు చెబుతున్నారు తప్ప, ఈ సవరణల వలన రాష్ట్రంలోని ఫ్యాక్టరీలు, షాపులు మరియు సంస్థలలో పనిచేసే 50 లక్షల మంది కార్మికుల పెద్ద ఎత్తున నష్టపోతారని వారు అన్నారు. వారానికి 48 గంటలకు మించి పనిచేయాల్సిన అవసరం లేదని, అవసరాన్ని బట్టి రోజువారి పనిగంటలో వెసులుబాటు కోసం ఈ మార్పులు చేశామని లేబర్ కమిషనర్ పత్రికల ద్వారా లేఖలు రాశారని కార్మికుల రోజువారి లేదా వారపు పని భారాన్ని పరివేక్షించే పని లేబర్ డిపార్ట్మెంట్ చేస్తుందా! అని కార్మిక సంఘ నాయకులు ప్రశ్నిస్తే వారి దగ్గర జవాబు లేదని వారు అన్నారు. కర్ణాటకలో అంతకుముందు ఉన్న బిజెపి ప్రభుత్వం వారపు పనిగంటలు 48 ఉంచి, రోజు పనిగంటలను అవసరాన్ని బట్టి పెంచుకోవడం లేదా తగ్గించుకోవడం చేయవచ్చని చట్టాన్ని మార్చిందన్నారు, ఆ తర్వాత వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆ చట్టాన్ని రద్దు చేయకుండా అలాగే ఉంచిందని ఈ రాష్ట్రంలో కూడా వైసిపి, టిడిపి ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక సవరణలను చేయడమో లేక వాటికి మద్దతు ఇవ్వడం చేస్తున్నాయని వారు విమర్శించారు. పార్టీలు వేరైనా వీరి విధానాలు ఒకటే అని అది బిజెపికి అనుకూలంగా పనిచేసే పార్టీలు తప్ప కార్మికుల పక్షాన నిలబడే పార్టీలు కాదని వారన్నారు. కార్మిక హక్కులపై దాడి జరుగుతున్న ఈ సమయంలో రాజకీయాలకు అతీతంగా ఐక్యంగా పోరాటానికి కార్మిక వర్గం సిద్ధం కావాలని జూలై 9న జరిగే దేశవ్యాప్త సమ్మెను ప్రతి ఒక్క కార్మికుడు పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎస్కే భాష, టింగు, నాగరాజు, హమాలి వర్కర్స్ యూనియన్ నాయకులు, కార్మిక సంఘం నాయకులు పాల్గొన్నారు.

# అక్బరుద్దీన్ కు హైడ్రా మినహాయింపు ఇచ్చిందా?

**జగిత్యాల ప్రతినిధి, ఉదయం న్యూస్**



మీడియా సంస్థలపై దాడులకు తెగబడుతుంటే రాష్ట్ర ప్రభుత్వం ఏం చేస్తోందికాంగ్రెస్ పాలనలో చట్టం కేసీఆర్ చుట్టంగా మారిందా,రేవంత్ రెడ్డి నిన్ను అకారణంగా జైల్లో వేసిన సంగతి మర్చిపోయావా,
సీఎం మీలో పౌరుషం చచ్చిపోయిందా?బీఆర్ఎస్ తో కుమ్మక్కైపోయారాలేకుంటే కాళేశ్వరంసహా అన్ని స్కాంలు చేసిన ఆ కుటుంబాన్ని ఎందుకు అరెస్ట్ చేయడం లేదు,తెలంగాణ కేసీఆర్, కేటీఆర్ జాగీర్ కాదు
ఖబడ్దార్.. ఇష్టమొచ్చినట్లు చేస్తే మిమ్ముల్ని రోడ్లపై తిరగనీయం.మీడియాపై దాడులు చేస్తే మీ అంతు చూస్తాంఏబీఎన్, ఆంధ్రజ్యోతిపై దాడి చేసిన 2 గంటల్లోనే మా కార్యకర్తలు టీ న్యూస్ ఛానల్ సంగతి చూస్తారు నిప్పులు చెరిగిన కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్.అక్రమ నిర్మాణాల పేరుతో పేదల ఇండ్లను కూల్చివేస్తున్న హైడ్రా అధికారులు చెరువులు, కుంటల్లో భవంతులు నిర్మించి కాలేజీలు, వ్యాపారాలు చేసుకుంటున్న అక్బరుద్దీన్ ఒవైసీ కుటుంబానికి మినహాయింపు ఇచ్చారా? అనికేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రశ్నించారు. అక్బరుద్దీన్ కాలేజీలో 10 వేల మంది విద్యార్థులు చదువుకుంటున్నందున అక్రమ నిర్మాణాలైనా వాటిని కూల్చలేమని చెబుతున్న హైడ్రా అధికారులు.. ఏ జీవనాధారం, గూడు లేక మూసీ పరివాహక ప్రాంతాల్లో కట్టుకున్న గుడిసెల్లో, చిన్న చిన్న ఇండ్లను ఎందుకు కూల్చివేశారని నిలదీశారు. అక్బరుద్దీన్ కుటుంబానికే విలువ ఉంటుందా? పేదల ప్రాణాలకు, జీవితాలకు విలువ లేదా? వాళ్లు మనుషులు కాదా? ఎంఐఎం నాయకులు పోలీసులను కొడితే చర్యలు తీసుకోరు. కరెంట్ బిల్లులు కట్టకుంటే వత్తాసు పలుకుతారా? ప్రభుత్వ, ప్రైవేట్ భూములను కబ్జా చేస్తే వత్తాసు పలుకుతారు? ఆఖరికి తీవ్రవాదులతో సంబంధాలున్న వాళ్లకు ఉద్యోగాలిచ్చి పోషిస్తుంటే పట్టించుకోరు? ఇదేం పద్దతి.. అంటూ మండిపడ్డారు. బీఆర్ఎస్ కు వ్యతిరేకంగా కథనాలు రాసిందనే కారణంతో ఏబీఎన్, ఆంధ్రజ్యోతి కార్యాలయాలపై ఆ పార్టీ నాయకులు దాడి చేసేందుకు సిద్ధమవడంపైనా కేంద్ర మంత్రి నిప్పులు చెరిగారు. మీడియాపై దాడులు చేస్తుంటే ముఖ్యమంత్రి, ప్రభుత్వం ఏం చేస్తోందని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి మీకు పౌరుషం లేదా మిమ్ముల్ని ఆకారణంగా జైల్లో వేసి బెయిల్ రాకుండా చేశారు కదా అవన్నీ మర్చిపోయి వాళ్లతో కుమ్మక్కైపోయారా, కాళేశ్వరం, ఈఫార్ములాసహా అనేక స్కాంలు చేసిన కేసీఆర్ కుటుంబాన్ని ఎందుకు అరెస్ట్ చేసి బొక్కలో వేయడం లేదు అని నిలదీశారు. మహా టీవీపై దాడి చేసినప్పుడే కఠినంగా వ్యవహరించి ఉంటే ఈ పరిస్థితి ఉత్పన్నమయ్యేది కాదు కదా అని ప్రశ్నించారు. ప్రజాస్వామ్యాన్ని, మీడియా స్వేచ్ఛను కాపాడే విషయంలో బీజేపీ ముందుంటుందని చెప్పారు. ఈ సందర్భంగా ఆయన బీఆర్ఎస్ నాయకులకు సవాల్ విసిరారు మీకు దమ్ముంటే ఏబీఎన్, ఆంధ్రజ్యోతి పై దాడులు చేసి చూడండి. మీరు దాడి చేసిన రెండే రెండు గంటల్లోనే మీ బీఆర్ఎస్ ఆఫీస్ ను, అందులోని టీవీ ఛానల్ సంగతి మా బీజేవైఎం నాయకులు చూస్తరు. అని స్పష్టం చేశారు.

# నిరుద్యోగుల ఉపాధి కోసమే DEET

**ఉదయం న్యూస్ వనపర్తి.**



తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేకంగా ప్రవేశపెట్టిన DEET*బిడిజిటల్( ఎంప్లాయిమెంట్ ఎక్చైజ్ ప్రోగ్రాం నిరుద్యోగులకు ఎంతో ఉపయోగపడనుందని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారుసోమవారం వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పరిశ్రమలు మరియు వాణిజ్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారుబిరాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు నిరుద్యోగుల ఉపాధి అవకాశాలను దృష్టిలో ఉంచుకొని యువత నైపుణ్యానికి తగిన ఉపాధిని కల్పించేందుకు ఈ ప్రోగ్రామ్ డిజైన్ చేశారని ఎమ్మెల్యే పేర్కొన్నారుఈ ప్రోగ్రాంలో నిరుద్యోగ యువత వారి పేర్లు నమోదు చేసుకుంటే, వారిని నైపుణ్యానికి తగిన ఉద్యోగాన్ని కల్పిస్తారని ఇంజనీరింగ్ చదివిన విద్యార్థులు, పాలిటెక్నిక్ చదివిన విద్యార్థులు, డిగ్రీ చదివిన విద్యార్థులు %ITI% చేసిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.ఈ సందర్భంగా వారు %DEET% సంబంధించిన పోస్టర్లు విడుదల చేశారు.కార్యక్రమంలో వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, స్థానిక సంస్థల కలెక్టర్ యాదయ్య, పరిశ్రమల శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు



# మండల పరిషత్ ప్రాథమిక ఆదర్శ పాఠశాల నందు ఆయుర్వేద అవగాహనా సదస్సు

**ఉదయం న్యూస్ రాజు శ్రీశైలం**

శ్రీశైలం ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల డాక్టర్ యం. స్వరూప ఆధ్వర్యంలో సోమవారం రోజు కొత్తపేట మండల పరిషత్ ప్రాథమిక ఆదర్శ పాఠశాల నందు విద్యార్థులకు ఆయుర్వేదం గురించి అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎం స్వరూప మాట్లాడుతూ వర్షాకాలంలో వచ్చే వ్యాధులు, తీసుకోవాల్సిన ముందు జాగ్రత్తలు గురించి వివరించారు. అలాగే పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కృష్ణవేణి మాట్లాడుతూ ఆయుర్వేదం మందులు ఉపయోగాలు గురించి పిల్లలకు వివరించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కమిటీ చైర్మన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో 8 మంది ఫేక్ డాక్టర్లు? తనిఖీల్లో గుర్తించిన టీజీఎంసీ.!

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**




అర్హత లేకుండానే వైద్యం చేస్తున్న 8 మంది ఫేక్ డాక్టర్లను గుర్తించామని, వారిపై ఎన్ఎంసీ నిబంధనల ప్రకారం కేసులు నమోదు చేస్తామని తెలంగాణ మెడికల్ కౌన్సిల్ అధికారులు వెల్లడించారు.
హైదరాబాద్ సిటీలోని బౌరంపేట్, దుండిగల్, సూరారం ప్రాంతాల్లో నకిలీ డాక్టర్లు.. యాంటీ బయాటిక్స్, స్టెరాయిడ్స్, పెయిన్ కిల్లర్స్, ఐవీ ఫ్లూయిడ్స్ వంటి అధిక స్థాయి మందులను రోగులకిచ్చి హాని కలిగిస్తున్నారు.సమాచారం అందుకున్న టీజీఎంసీ అధికారులు దాడులు నిర్వహించారు. ఆరెంజ్ క్లినిక్ ఎస్ కే. నగులమీరా, బీఎల్ఆర్ క్లినిక్ డా. పి. సూర్యలత, నాని మినీ హాస్పిటల్ కె. వెంకటేశ్, శ్రీ సాయి ఫస్ట్ ఎయిడ్ సెంటర్ వై. సూర్యనారాయణ, శ్రీ శ్రీనివాస ఫస్ట్ ఎయిడ్ సెంటర్ శివ శంకర్, బాలాజీ క్లినిక్ చి. విట్టల్, నందుశ్వర్ ఫస్ట్ ఎయిడ్ సెంటర్ శంకర్ గౌడ్, మస్తాన్ ఫస్ట్ ఎయిడ్ సెంటర్ ఎస్.కె మస్తాన్, సెంటర్లపై టీజీఎంసీ వైస్ చైర్మన్ డా. జి. శ్రీనివాస్, సభ్యుడు డా. విష్ణు బృందాలు దాడులు నిర్వహించాయి. అనంతరం నిందితులపై ఎన్ఎంసీ చట్టం ప్రకారం కేసులు నమోదు చేయనున్నట్లు చెప్పారు. నకిలీ వైద్యుల సమాచారం తెలిస్తే వాట్సప్ నంబర్ 91543 82727 ద్వారా తెలియచేయాలని ప్రజలను కోరారు.

ఉదయం న్యూస్
ఎడిటర్: సి. శేఖర్ యం

# పంచాయితీ అడ్వాన్స్మెంట్ ఇండెక్స్ పై అధికారులకు ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం

మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి విశ్వ మోహన్.

**తుగ్గలి:ఉదయం న్యూస్:**



జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పంచాయితీ అడ్వాన్స్మెంట్ ఇండెక్స్ విషయం పై మండలంలోని గల అన్ని శాఖల మండల స్థాయి అధికారులకు,ఉద్యోగులకు ఒక్కరోజు పాటు శిక్షణ కార్యక్రమును నిర్వహిస్తున్నట్లు తుగ్గలి ఎంపీడీవో విశ్వమోహన్ తెలియజేశారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో ఎంపీడీవో విశ్వమోహన్ మాట్లాడుతూ 9-7-2025 తేదీ బుధవారం రోజున ఉదయం 9:30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు స్థానిక ఎంపీడీవో కార్యాలయం నందు గల సమావేశ భవనం నందు ఒక్కరోజు పాటు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలియజేశారు.ఈ శిక్షణ కార్యక్రమానికి మండల స్థాయి అధికారులైన పిఆర్ఏఈ,ఆర్డబ్ల్యూఎస్ ఏఈ,ఎంఈఓ, డిప్యూటీ ఎంపీడీవో,అగ్రికల్చర్ ఏవో, ఏపిఎం,ఏపిఓ,ఐసిడిఎస్ సూపర్వైజర్లు, మెడికల్ ఆఫీసర్లు,పంచాయితీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్ లు,ఇంజనీరింగ్ అసిస్టెంట్లు,ఏఎన్ఎం లు,వివిఎస్ ఉద్యోగులు తప్పకుండా హాజరు కావాలని ఆయన తెలియజేశారు.ఈ ఒక్కరోజు శిక్షణ కార్యక్రమానికి సంబంధించి అధికారులకు హాజరు మరియు గ్రూప్ ఫోటో జిల్లా అధికారులకు పంపవలసి ఉంటుందని, కావున అధికారులందరూ తప్పకుండా హాజరు కావాలని తుగ్గలి ఎంపీడీవో విశ్వమోహన్ తెలియజేశారు.

## అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలి: ఎమ్మెల్యే కోట్ల

**బేతంచర్ల, ఉదయం న్యూస్:**



అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని డోన్ నియోజకవర్గం ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి తెలిపారు. ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా డోన్ నియోజకవర్గం ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి బేతంచెర్ల మండలంలోని హెచ్. కొట్టాల, కొమ్మర్రు కొట్టాల, గొర్లగుట్ట గ్రామాలకు సోమవారం నాడు విచ్చేసి ఇంటింటికి తిరిగి సమస్య లను అడిగి తెలుసుకున్నారు. ఆయనతో పాటు మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ ఉన్నారు. వీధిధర గ్రామం లోని సమస్యలను అడిగి తెలుసుకుని అధికారులతో చర్చించి వాటిని వెంటనే పరిష్కారం చేయాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన అధికారు లతో మాట్లాడుతూ అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని టి.డి.పి నాయకులు పాల్గొన్నారు.

# నిరుద్యోగుల ఉపాధి కోసమే

**ఉదయం న్యూస్ వనపర్తి.**





తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేకంగా ప్రవేశపెట్టిన బిడిజిటల్(ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్) ప్రోగ్రాం నిరుద్యోగులకు ఎంతో ఉపయోగపడనుందని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారుసోమవారం వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పరిశ్రమలు మరియు వాణిజ్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారుబిరాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు నిరుద్యోగుల ఉపాధి అవకాశాలను దృష్టిలో ఉంచుకొని యువత నైపుణ్యానికి తగిన ఉపాధిని కల్పించేందుకు ఈ ప్రోగ్రామ్ డిజైన్ చేశారని ఎమ్మెల్యే పేర్కొన్నారుఈ ప్రోగ్రాంలో నిరుద్యోగ యువత వారి పేర్లు నమోదు చేసుకుంటే, వారిని నైపుణ్యానికి తగిన ఉద్యోగాన్ని కల్పిస్తారని ఇంజనీరింగ్ చదివిన విద్యార్థులు, పాలిటెక్నిక్ చదివిన విద్యార్థులు, డిగ్రీ చదివిన విద్యార్థులు %ITI% చేసిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.ఈ సందర్భంగా వారు %DEET% సంబంధించిన పోస్టర్ను విడుదల చేశారు.కార్యక్రమంలో వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, స్థానిక సంస్థల కలెక్టర్ యాదయ్య, పరిశ్రమల శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు

## నిరంతర కార్యాచరణ తోనే రైతు సంక్షేమం:

జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ వడ్డేపల్లి హనుమంతు

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**

మన దేశంలో కరోనా కారణంగా నాలుగేళ్ల క్రితం దాదాపు అన్ని కీలక రంగాల్లోనూ ఉత్పత్తి నిలిచిపోయిన సమయంలో 140 కోట్ల దేశ ప్రజల ఆకలిని తీర్చింది వ్యవసాయ రంగమే. దేశానికి స్వాతంత్ర్యం లభించిన కాలంలో 25కోట్ల దేశ జనాభాకు రెండు పూటలా తినగలిగే ఆహార ధాన్యాలు పండించే పరిస్థితి లేదు. పిఎల్%–%480' అగ్రిమెంట్ ద్వారా ఇతర దేశాల నుంచి ఆహార ధాన్యాలను దిగుమతి చేసుకునేవాళ్లం. దానిని 'షిప్ టు మౌత్' ఎకానమీ అనేవారు. అంటే, విదేశాల నుంచి ఓడల్లో ఆహార ధాన్యాలు వస్తేనే ప్రజలకు తిండి లభించేది. అటువంటి దుర్భర పరిస్థితులను అధిగమించడానికి ప్రభుత్వాలు, వ్యవసాయ శాస్త్రవేత్తలు కృషి చేశారు. ఫలితంగా, తొలుత హరితవిప్లవం, ఆ తర్వాత క్షీర విప్లవం చోటుచేసుకున్నాయి. నేడు పుష్కలంగా ప్రజానీకానికి తిండిగింజలు అందుబాటులోకి రావడమేకాక ఎగుమతులు చేసే అవకాశం ఏర్పడింది. అయితే, ఇదంతా నాణేనికి ఒకవైపు మాత్రమే. ఆహార ధాన్యాలు పుష్కలంగా ఉత్పత్తి అవుతున్నప్పటికీ రైతుల పరిస్థితి మాత్రం నానాటికీ తీసి కట్టుగానే ఉంటున్నది.

సెంటర్ ఫర్ స్టడీ ఆఫ్ డెవలపింగ్ సొసైటీ సీఎస్‌డీసీ, నివేదిక ప్రకారం వ్యవసాయం గిట్టుబాటు కాకపోవడంతో 76 శాతం మంది రైతులు వ్యవసాయాన్ని మానుకొని ఇతర ప్రత్యామ్నాయ ఉపాధి మార్గాల్లోకి మళ్లాలని భావిస్తున్నారు. ఇందుకు పలు కారణాలు ఉన్నాయి. అందులో ముఖ్యంగా వ్యవసాయం ద్వారా ఆదాయం లభించకపోగా అప్పు మిగలడంబీ ఇంకా వ్యవసాయంలోనే కొనసాగితే తమ భవిష్యత్తు మరింత దుర్భరంగా మారుతుందేమోనన్న భయాందోళనలుబీ తరచుగా కరువు, వరదలు, చీడపీడల రూపంలో కలుగుతున్న అపార నష్టాలుబీ ప్రభుత్వాల నుంచి పంట నష్టపరిహారం అందించడంలో గానీ, కనీస మద్దతు ధరలు కల్పించడంలో గానీ ఆశించిన మేర సహాయ సహకారాలు లేకపోవడంబీ అప్పులు, ఇతరత్రా సమస్యల వల్ల కుటుంబంలో పెరుగుతున్న ఆర్థిక ఒత్తిడులు, అశాంతి. వీటితోపాటు వ్యవసాయానికి అవసరమైన పెట్టుబడులు సకాలంలో దొరక్కపోవటంబీ నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు అందుబాటులో లేకపోవడంబీ అష్టకష్టాలు పడి పంట పండిస్తే వాటికి కనీస మద్దతు ధర లభించకపోవడంబీ మార్కెట్‌లో దళారుల బెడదబీ సరైన ధర వచ్చేవరకు పంట ఉత్పత్తిని భద్రపర్చుకొనే గిడ్డంగుల సదుపాయం లేకపోవడం.. ఇంకా అనేక సమస్యలు, సవాలక్ష కారణాలు దశాబ్దాల తరబడి భారత రైతాంగాన్ని వేధిస్తున్నాయి.

2022 నాటికి రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని 2016లో ఎన్డీఏ ప్రభుత్వం హామీ ఇచ్చింది. కానీ ఇప్పటివరకూ ఆచరణలో ఆ హామీ పూర్తిగా నెరవేరలేదు. డా. స్వామినాథన్ కమిషన్ సిఫారసు మేరకు పంట వ్యయానికి 50శాతం కలిపి కనీస మద్దతు ధర అందిస్తామన్న హామీ నేటికీ ఆచరణలోకి రాలేదు. పైగా, ఆ ఫార్ములాను అమలు చేస్తే వినియోగదారుడిపై భారం పడుతుందని సర్వోన్నత న్యాయస్థానంలో అఫిడవిట్ దాఖలు చేసి తప్పించుకున్నారు. కాగా, ఇటీవలి కాలంలో రైతులకు నష్టాలు పెరిగాయి. వాతావరణ మార్పుల వల్ల వ్యవసాయ ఆదాయాలు 15 నుంచి 20 శాతం వరకు పడిపోయినట్లు 2023%–%24 ఆర్థిక సర్వే స్పష్టం చేసింది. ఫలితంగా, 2020లో ప్రతి మూడు రైతు కుటుంబాల్లో ఒకటి అప్పుల ఊబిలో కూరుకుపోగా, ప్రతి రుణగ్రస్థ రైతు కుటుంబం తలసరిన రూ.1.03 లక్షల అప్పు మోస్తున్నట్లు గణాంకాలు వెల్లడిస్తున్నాయి.

ఆర్థిక సర్వే ప్రకారం గత ఐదేళ్లుగా దేశ వ్యవసాయాభివృద్ధి సగటు రేటు 3.5శాతం. ఆహార ధాన్యాల ఉత్పత్తి కూడా గణనీయంగా పెరిగింది. కానీ, రైతులకు ఒరిగింది శూన్యం. కారణం అధిక ఉత్పత్తి ఉన్నప్పుడు ధరల పతనం జరిగి రైతులు నష్టపోయే పరిస్థితి ఏర్పడటం. పంట అధికంగా పండినపుడు ఎగుమతులు చేసుకొనే వెసులుబాటు సామాన్య రైతులకు లేదు. మరో పక్క విదేశాల నుంచి పప్పుధాన్యాలతోపాటు పండ్లు, కూరగాయలు దిగుమతి కావడంతో దేశీయ రైతాంగం ఆ పోటీని తట్టుకోలేకపోతున్నారు. వ్యవసాయం గిట్టుబాటుకాక అప్పుల భారం పెరిగి రైతులు పెద్ద సంఖ్యలో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు.

నిజానికి, వివిధ రకాల వ్యవసాయ ఉత్పత్తుల్లో నేటికీ భారతదేశం అగ్రస్థానంలో ఉంది. కానీ, హెక్టారుకు వచ్చే సగటు ఉత్పత్తి, ఉత్పాదకతలో మాత్రం అట్టడుగు స్థానంలో ఉంది. మొక్కజొన్న, వరి, గోధుమ, సోయా తదితర పంటల ఉత్పాదకతలో భారత్ వృద్ధి నత్తనడకన ఉండగా, బ్రెజిల్ లాంటి దేశాలు సైతం ఉత్పాదకతలో శరవేగంగా ముందుకు సాగుతున్నాయి. దేశ ఆహార భద్రతకు కీలకమైన వ్యవసాయ రంగాన్ని సమూలంగా మార్పు చేసే అవకాశం గతంలో కంటే ఇప్పుడు ఎక్కువగా ఉంది.

# రిషిత మృతి పై తల్లిదండ్రులకు అనుమానం ఉందని సమగ్ర విచారణ చెయ్యాలి అని ఆవేదం వ్యక్తం చేసిన వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శ్రీమతి బుట్టా రేణుక



**ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**

ఎమ్మిగనూరు పట్టణంలో ప్రభుత్వ పెద్ద ఆసుపత్రికి వెళ్లి ఏపీఆర్జేసీ కళాశాలలో నిన్న ఉరి వేసుకుని మృతి చెందిన రిషిత మృతదేహాన్ని సందర్శించి నివాళు లర్పించి,తల్లిదండ్రులను పరామర్శించి,ఆర్థిక సాయం చేసిన వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి బుట్టా రేణుక గారు, పార్టీ సీనియర్ నాయకులు బుట్టా శివ నీలకంఠ గారు. శ్రీమతి బుట్టా రేణుక గారు మాట్లాడుతూ ఎమ్మిగనూరు మండలం బనవాసి ఏపీ ఆర్ జె సి కళాశాలలో ఇంటర్మీడియట్ ఫస్టియర్ చదువుతున్న తిరుపతి వాసి రిషిత నిన్నటి దినమున కళాశాల బాత్ రూమ్ లో ఉరి వేసుకుని మృతి చెందడం జరిగింది. కానీ వారి తల్లిదండ్రులు చెప్పిన మాటలకు కళాశాల యాజమాన్యం చెప్పిన మాటలకు పొంత లేని విధంగా ఉందని,రిషిత ఐదవ తరగతి నుండి పదవ తరగతి వరకు గురుకుల పాఠశాల హాస్టల్లో చదివిందని,పదవ తరగతిలో (600/531)మార్కులు సాధించిందని,ఏడో తరగతి నుండి పదవ తరగతి వరకు క్లాస్ లీడర్ గా ఉందని, చాలా మనోధైర్యంగా ఉంటుందని, కొత్తగా హాస్టల్లో చేరిన పిల్లలకు హోమ్ సిక్ ఉంటుంది, కానీ రిషిత ఐదు నుండి పదవ తరగతి వరకు హాస్టల్లో ఉంది కాబట్టి హోమ్ సిక్ ఉండదని ఆమె తల్లిదండ్రులు తెలిపారు అని హోమ్ సిక్ కాకుండా ఇంకా ఏమైనా ఉందా అనేదానిపై పై అధికారులతో సమగ్ర విచారణ చేయించాలని ఆవేదము వ్యక్తం చేసిన శ్రమతి బుట్టా రేణుక గారు బనవాసి ఏపీఆర్జేసీ కళాశాలను సందర్శించిన శ్రీమతి బుట్టా రేణుక గారు బుట్టా శివ నీలకంఠ గారు. కళాశాలలో చదువుతున్న ఫస్ట్ ఇయర్ రిషిత క్లాస్ రూమ్ విద్యార్థులతో మాట్లాడుతూ మీరు చాలా మనోధరంగా ఉండాలని, మీ పైన మీ తల్లిదండ్రులు చాలా ఆశలతో ఉంటారని, ఏ సమస్యలు వచ్చినా మనోధారంగా ఉండి మీపై అధికారులతో కానీ, మీకు సన్నితంగా ఉన్న ఉపాధ్యాయులతో గాని మాట్లాడి సమస్యని తీర్చుకోవాలని,క్షణికావేశలతో ఏ నిర్ణయాలు తీసుకోకూడదని,కళాశాలలో ఏ సమస్యలు ఉన్న మీరు తెలియజేయాలని, అలాగే ఇక్కడ చదువుతున్న విద్యార్థుల కోసం వచ్చిన తల్లిదండ్రులతోనూ మాట్లాడి మీరు మనోధైర్యంగా ఉండాలని, అలాగే కళాశాల అధికారులతో ఇక్కడ జరిగిన సంఘటన అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కామర్తి నాగేశప్ప, మున్సిపల్ వైస్ చైర్మన్ నజీర్ అహ్మద్, జిల్లా అధికార ప్రతినిధి కే సునీల్ కుమార్, చేనేత జిల్లా అధ్యక్షులు ఎంకే శివప్రసాద్,జిల్లా మైనారిటీ ఉపాధ్యక్షులు మహబూబ్ బేగ్,పార్టీ నాయకులు పాల శ్రీనివాసరెడ్డి, పట్టణ ఉపాధ్యక్షులు కోటకొండ నరసింహులు, నియోజవర్గ గ్రీవెన్స్ సెల్ అధ్యక్షులు విశ్వనాథ రమేష్, జిల్లా మేధావుల ఫోరం కార్యదర్శి అగ్రహారం నాగిరెడ్డి, జిల్లా బూత్ కమిటీ కార్యదర్శి బైలుప్పుల నాగభూషణ్ రెడ్డి, పట్టణ కార్యదర్శి రాముడు,18 వ వార్డు సోమేష్,ఫయాజ్, గౌస్ యూసఫ్, కొండాపూర్ ఖలీల్,విద్యార్థి తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు

# ఖరీఫ్ కు సంబంధించి కే.సి.కెనాల్ నుండి కర్నూలు జిల్లా ఆయకట్టు 3763 ఎకరాలకు జూలై 15 వ తేది నుండి నీటి విడుదలకు నిర్ణయం




**ఉమ్మడి జిల్లాలో 68 చెరువులు నింపే పథకంలో భాగంగా హంద్రీ నీవా నీటితో జిల్లాలో ఉన్న 33 ట్యాంక్ లను పూర్తిగా నింపాలి జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

**కర్నూలు, జూలై 07:-ఉదయం న్యూస్**

ఖరీఫ్ కు సంబంధించి కే.సి.కెనాల్ నుండి కర్నూలు జిల్లా ఆయకట్టు 3763 ఎకరాలకు జూలై 15 వ తేది నుండి నీటిని అందించేందుకు నీటిపారుదల సలహా మండలి నిర్ణయించినట్లు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు..సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన నీటిపారుదల సలహా మండలి సమావేశం లో జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, ఎమ్మెల్సీ బిటి నాయుడు, పాణ్యం శాసనసభ్యులు గౌరు చరిత,ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎల్ ఎల్ సి కి సంబంధించి జూలై 10 వ తేదీ ఇండెంట్ పెడితే, 18 వ తేది నుండి నీటిని విడుదల చేసేలా నీటి పారుదల సలహా మండలి ద్వారా నిర్ణయం తీసుకోవడం జరిగిందని తెలిపారు... గుండ్రేవుల, వేదవతి ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టేందుకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని తీర్మానించడం జరిగిందన్నారు.. అలాగే హంద్రీ నీవా నుండి కల్లూరు మండలం నాయకల్లు, కోడుమూరు మండలం లద్దగిరి గ్రామాల వద్ద రెండు స్లూయిస్ లు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానం చేయడం జరిగిందన్నారు..హంద్రీ నీవా కాలువ సామర్థ్యం 3850 క్యూసెక్కులకు పెంచుతూ చేపడుతున్న విస్తరణ పనులను త్వరలో పూర్తిచేసి, జూలై 15 నుంచి నీటిని విడుదల చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని కలెక్టర్ తెలిపారు.. ఇది జిల్లాకు మంచి విషయం అని కలెక్టర్ పేర్కొన్నారు.. ఉమ్మడి జిల్లాలో 68 చెరువులు నింపే పథకంలో భాగంగా హంద్రీ నీవా నీటితో జిల్లాలో ఉన్న 33 ట్యాంక్ లను పూర్తిగా నింపాలన్నారు..గత ఏడాది జిల్లాలో అన్ని చెరువులను నింపడం వల్ల జిల్లాలో నీటి సమస్య అంతగా రాలేదన్నారు.. అదే విధంగా ఈసారి కూడా జూలై 15 వ తేది నీటినివిడుదల చేయగానే, చెరువులు నింపేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఇరిగేషన్ శాఖ అధికారులను ఆదేశించారు.. ఇలాగే మార్చి 31 వరకు చెరువులను నింపుతూనే ఉండాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు గ్రామీణ నీటి సరఫరా శాఖ, ఇరిగేషన్, రెవెన్యూ శాఖల అధికారులు ఈ అంశంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ ఆదేశించారు.. చెరువుల్లో పూడికతీత అవసరమైతే %చీ=జు+టా% కింద వెంటనే చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.. ఇరిగేషన్ అధికారులు తహసీల్దార్లు టీములుగా ఏర్పడి, ఆయా ప్రాంతాల్లో చెరువులను వీఆర్వోల ద్వారా విజిట్ చేయించి, ఎక్కడైనా దెబ్బతిని ఉంటే వెంటనే మరమ్మతులు చేయించాలని కలెక్టర్ ఆదేశించారు. కర్నూలు నగరానికి తాగు నీటి సమస్య లేకుండ హెచ్ ఎన్ ఎస్ ఎస్ కి ఎపుడైతే నీటిని విడుదల చేస్తారో, ఆ వెంటనే గాజుల దిన్నె ప్రాజెక్టుకు నీటిని విడుదల చేయాలని కలెక్టర్ హెచ్ ఎన్ ఎస్ ఎస్ అధికారిని ఆదేశించారు..


బసాపురం ట్యాంక్ మరమ్మత్తుల గురించి ఆదోని ఎమ్మెల్యే లేవనెత్తిన అంశంపై మాట్లాడుతూ, బసాపురం ట్యాంకు కు సంబంధించి కొంతమేరకు ఎన్ఆర్ఈజీఎస్ లో పనులు చేసే అవకాశం ఉండవచ్చని, ఆ అంశాన్ని పరిశీలించాలని కలెక్టర్ డ్వామా పీడీ వెంకటరమణయ్యను ఆదేశించారు.

ఎల్ఎల్సి నుండి నీటి కొరకు ఎంత ఇండెంట్ పెడితే అంతే వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఇరిగేషన్ ఎస్ఈ ని ఆదేశించారు.. బి. తాండ్రపాడు గంగమ్మ చెరువు కు సంబంధించి ఎన్జీటీ తీర్పు ప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కర్నూలు ఆర్డీవోను ఆదేశించారు.. జిల్లాలో యూరియా కొరత ఎక్కడ కూడా లేదని కలెక్టర్ తెలిపారు.. కొంత కృత్రిమ కొరత సృష్టిస్తున్నట్లు తెలుస్తోందని, వ్యవసాయ అధికారులతో ఈ అంశం పై సమీక్ష నిర్వహించి, సమస్య లేకుండా చూడాలని, ఇందుకు సంబంధించి నివేదిక ఇవ్వాలని కలెక్టర్ ఆదోని సబ్ కలెక్టర్, కర్నూలు, పత్తికొండ ఆర్డీఓ లను ఆదేశించారు.. అలాగే కృత్రిమ కొరత సృష్టిస్తున్న వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కలెక్టర్ అధికారులు ఆదేశించారు.. జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి మాట్లాడుతూ హంద్రీనీవా విస్తరణ పనుల పూర్తి, నీటి విడుదల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు.. అలాగే 77 చెరువులను ఎప్పటిలోపు నింపుతారని అధికారులను ప్రశ్నించారు. హంద్రీనీవా విస్తరణ పనులను త్వరలోనే పూర్తి చేసి, నీటిని విడుదల చేస్తామని, 77 చెరువులను నింపడానికి నాలుగు నెలల సమయం పడుతుందని హంద్రీనీవా ఎస్ ఈ సమాధానమిచ్చారు.ఎమ్మెల్సీ బీటీ నాయుడు మాట్లాడుతూ అయ్యేది సమావేశాలు మొక్కుబడిగా కాకుండా, ఆచరణాత్మకంగా ఉండాలని అధికారులకు సూచించారు.. కూటమి ప్రభుత్వం అధికారంలో అధికారంలోకి రాగానే వర్షాలు పుష్కలంగా కురుస్తాయని, వచ్చిన నీటిని సాగునీరు, తాగునీరుకు పనికి వచ్చేలా సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.. కర్నూలు పార్లమెంట్ పరిధిలో సాగు నీరు లేకపోవడం వలన వలసలు జరుగుతున్నాయని, అందువల్ల వేదవతి, గుండ్రేవుల ప్రాజెక్టుల నిర్మాణం కోసం కృషి చేస్తున్నామని ఎమ్మెల్సీ తెలిపారు.. ఆ మేరకు ఈ రెండు ప్రాజెక్టుల నిర్మాణం కోసం ఈ సమావేశంలో తీర్మానం చేయాలని ఎమ్మెల్సీ సూచించారు. అలాగే ఆదోనికి సంబంధించి బసాపురం సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ మరమ్మత్తుల కోసం ఇప్పటినుంచే జాగ్రత్త తీసుకోవాలని, గాజులదిన్నె ప్రాజెక్టును ముందుగానే నింపాలని ఎమ్మెల్సీ అధికారులకు సూచించారు..పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత మాట్లాడుతూ గుండ్రేవుల రిజర్వాయర్ నిర్మాణాన్ని చేపట్టడానికి ఈ సమావేశంలో తీర్మానం చేయాలని, ఈ అంశాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు.. హంద్రీనీవా నుంచి వాటర్ నీరు వదలగానే వెంటనే గాజులు తిన్న ప్రాజెక్టుకు నీటి నిల్వ ఉండేలా చర్యలు తీసుకోవాలని దీన్ని అధిక ప్రాధాన్యతగా భావించాలని ఎమ్మెల్యే అధికారులను కోరారు.. అలాగే నాయకల్లు, లద్దగిరి గ్రామాల వద్ద పంటల సాగు కోసం రెండు స్లూయిస్ లు ఏర్పాటు చేయాలని, దీన్ని కూడా ప్రాధాన్యతగా భావించాలని ఎమ్మెల్యే కోరారు. ఓర్వకల్లు, కల్లూరు మండలాల్లోని అన్ని చెరువులను నింపాలని ఎమ్మెల్యే అధికారులను కోరారు. ఆదోని ఎమ్మెల్యే డా. పార్థసారథి మాట్లాడుతూ ఆదోని సబ్ డివిషన్లో మైనర్ ఇరిగేషన్ శాఖకు సంబంధించి 4 ఏఈలు, ఒక డి ఈ పోస్ట్ ఖాళీ గా ఉన్నాయని, ఒక్క ఇంజనీర్ కూడా లేకపోవడం వల్ల ప్రతిపాదనలు పంపడానికి ఇబ్బందిగా ఉందని ఎమ్మెల్యే కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. కలెక్టర్ స్పందించి ఈరోజు ఒక డి ఈ, ఒక ఏఈ ని వెంటనే పోస్ట్ చేయాలని ఇరిగేషన్ ఎస్ ఈ బాలచంద్రారెడ్డిని ఆదేశించారు.. ఆదోని తాగునీటి అవసరాలను తీర్చే బసాపురం సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ ఒకవైపు కృంగిపోయిన నేపథ్యంలో 33 కోట్లతో మరమ్మతులకు ప్రతిపాదనలు పంపించడం జరిగిందన్నారు.. అయితే ఇప్పుడు రెండవ వైపు కూడా కుంగిపోయిందని, తద్వారా 20% నీటిని కూడా నిల్వచేయలేని పరిస్థితిలో సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ ఉన్నందున, వచ్చే వేసవిలోపు ఎస్ ఎస్ ట్యాంక్ ను మరమ్మత్తులు చేయాలని ఎమ్మెల్యే కోరారు.. ఆదోని నియోజకవర్గం లోని గజ్జెల్లి పెద్ద హరివాణం నాగనాతనహళ్లి బసాపురం చిన్న హరివాణం మధిర హానవోలు తదితర ట్యాంకులకు సంబంధించి మెయిన్ కెనాల్ నుంచి పైప్లైన్లను ఆధునికరించాలని, అందుకు సంబంధించిన ప్రతిపాదనలు రూపొందించి ప్రభుత్వానికి పంపాలని ఎమ్మెల్యే కోరారు..కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి మాట్లాడుతూ

కేసి కెనాల్, గాజుల దిన్నె ప్రాజెక్టుకు నీరు ఎప్పుడు ఇస్తారని అధికారులను ప్రశ్నించారు.. గుండ్రేవుల ప్రాజెక్టు నిర్మాణం కోసం తీర్మానం చేయాలని సూచించారు.. బి తాండ్రపాడు గంగమ్మ చెరువు అన్యాక్రాంతమైందని, అన్యాక్రాంతమైన చెరువును పునరుద్ధరించాలని ఎన్జీటీ తీర్పు ఇచ్చిందని, ఆ మేరకు చెరువును కాపాడాలని ఎమ్మెల్యే కలెక్టర్ ను కోరారు..సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య,ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, జలవనరుల శాఖ ఎస్ఈ బాలచంద్రా రెడ్డి, హంద్రీనీవా ఎస్ఈ పాండురంగయ్య, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, పత్తికొండ ఆర్ డి ఓ భరత్ నాయక్ కెసి కెనాల్ ఈ ఈ ప్రతాప్, మైనర్ ఇరిగేషన్ ఈఈ శ్రీనివాసులు, జలవనరుల శాఖ డిప్యూటీ ఎస్ఈ మల్లికార్జున రెడ్డి, పి డబ్ల్యూ డి డిఈ శ్రీనివాస్ నాయక్, గాజులదిన్నె డిఈ విజయ కుమార్, ఆర్డీఎస్ ప్రాజెక్ట్ ఈఈ, డిస్ట్రిబ్యూషన్ కమిటీ చైర్మన్ లు టిప్పు సుల్తాన్, రమాకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు..

# ప్రజా అర్జీల పరిష్కారంలో నాణ్యత పెరగాలి

**కర్నూలు, జూలై 07:-ఉదయం న్యూస్**



ప్రజా అర్జీల పరిష్కారంలో నాణ్యతను పెంచి అర్జీదారులు సంతృప్తి చెందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుండి అర్జీలను జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, డిఆర్ఓ స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.... ప్రజా పరిష్కార వేదికకు వచ్చే అర్జీదారుల సమస్యల పరిష్కారంలో అధికారులు మెరుగైన దృష్టి సారించాలన్నారు. జిల్లాలో రెవెన్యూ, రీసర్వే అంశాలపై ఎక్కువ శాతం ఫిర్యాదులు రావడం జరుగుతుందని అందుకు ఆర్డీఓలు, తహశీల్దార్లు ప్రత్యేక దృష్టి సారించి పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ హెచ్చరించారు. ముఖ్యంగా ఆర్డీఓలు ప్రతి రోజూ తహశీల్దార్లతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించి అర్జీలు బియాండ్ ఎస్ఎల్ఏ వెళ్లకుండా పరిష్కరించేలా చూడాలన్నారు. రీఓపెన్, గడువులోపల అర్జీలపై నేరుగా ముఖ్యమంత్రి కార్యాలయం నుండి సమీక్ష చేయడం జరుగుతుంది కాబట్టి వాటి పరిష్కారంలో జాప్యం లేకుండా చూడాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అదే విధంగా ప్రజా పరిష్కార వేదికకు వచ్చే విభిన్న ప్రతిభావంతుల కోసం 3 సహాయకులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పిజిఆర్ఎస్ ద్వారా స్వీకరించిన కొన్ని దరఖాస్తులు1. మిద్దూరు మండలం, మిద్దూరు గ్రామానికి చెందిన టి.వెంకట లక్ష్మమ్మ తన భర్త చనిపోయి రెండు సంవత్సరాలు అయ్యిందని తనకు వితంతు పెన్షన్ మంజూరు చేసేలా చూడాలని కలెక్టర్ కు దరఖాస్తు సమర్పించుకున్నారు.2. బనగానపల్లె మండలం, నందవరం గ్రామానికి చెందిన టంగుటూరి చిన్న సత్యనారాయణ రెడ్డి సర్వే నెం.779లో 3.15 సెంట్ల స్థలం కొనుగోలు చేయడం జరిగిందని, కానీ రిజిస్ట్రేషన్ సమయంలో సదురు సర్వే నెంబరు డిజిటల్ లాక్ తొలగించగలరని కలెక్టర్ కు అర్జీ సమర్పించారు.3. ఉయ్యాలవాడ మండల, ఉయ్యాలవాడకు చెందిన టి.రామా నాయుడుకు ఇంజేడు గ్రామంలో 2.15 ఎకరాల పొలం ఉండగా, రీసర్వేలో అనంతరం ఇంకొక రైతు పొలం కలిపి ఆన్లైన్ లో నమోదు చేయడం ద్వారా తల్లికి వందనంకు చెందిన నగదు జమ కాలేదని, కావున రీసర్వే చేసి ఇంకొకరి పొలాన్ని తొలగించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు సమర్పించుకున్నారు.ఇంకా ఈ కార్యక్రమంలో 221 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ కు అర్జీలు సమర్పించారు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



# పూర్వ మఠాధిపతిగారిచే నామినేట్ కాబడిన వ్యక్తే గోవిందస్వామి

**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**



వేద విద్య,భగవద్గీత శిక్షణ పూర్తి చేసారుపతంజలి యోగ శాస్త్రం ,అష్టావధానం శిక్షణ పొందారుకాళికాంబ సప్తశతి లాంటి పద్యాలు రాయడంలో శిక్షణ పొందారుదివంగత మఠాధిపతి సతీమణి మారుతి మహాలక్ష్మి బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధిపూర్వ మఠాధిపతులు, శ్రీశ్రీశ్రీ వసంత వెంకటేశ్వర స్వాముల వారిచే, వీరబ్రహ్మేంద్ర స్వాములవారి ఆత్మ ప్రబోధముతో నియామకం కాబడిన గోవిందస్వామి సంస్కృత మీడియం లో మాధ్యమిక స్తాయి వేద విద్యను భారత దేశంలోనే ప్రతిష్ఠాత్మకమైన తిరుమల లోని జాతీయ సంస్కృత విశ్వ విద్యాలయంలో పూర్తి చేసారని దివంగత మఠాధిపతి సతీమణి మారుతి మహాలక్ష్మి గారు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. గోవింద స్వామిఅన్ని రకాల విద్యలో విశ్వవిద్యాలయంలో టాపర్ గా నిలిచారన్నారు.గోవింద స్వామి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి వారసులలో సంస్కృత విద్యను నేర్చుకొన్న మొదటి వారని ఆమె పేర్కొన్నారు.వేద విద్య, వ్యాకరణం, సంస్కృతం, జ్యోతిష్యం, యోగ శాస్త్రం సిలబస్ లో అభ్యసించారనీ,అదనంగా ప్రొఫెసర్ సచ్చిదానంద మూర్తి గారి దగ్గర భగవద్గీత అష్టావధానం గురించి శిక్షణ పొందారని అన్నారు.అష్టావధానం అనేది ప్రపంచంలో ఎన్నో భాషలున్నా, కేవలం తెలుగు భాషలో మాత్రమే ఉన్న ఒక సాహితీ ప్రక్రియ అని, ఈ ప్రక్రియలో "అవధాన విద్యా వికాస పరిషత్" కు సంబంధించిన గురు పూజ్య ఆముదాలపల్లి మురళి కృష్ణ గారి వద్ద అష్టావధానంలో మెళకువలు, వీరబ్రహ్మేంద్రస్వామి వారి రచించిన కాళికాంబ సప్తశతి లాంటి, పద్యాలు రాయడంలో శిక్షణ, తేటగీతి, ఆటవెలది మొదలగు పద్యములు రచించడంలో శిక్షణ పొందారని చెప్పారు. మాధ్యమిక విద్యను పూర్తి చేసుకొని ఉన్నత విద్యకు అదే విశ్వవిద్యాలయంలో చేరారని చెప్పారు.పూర్వ మఠాధిపతి గారునా మొదటి నలుగురు కొడుకులకు, మఠం యొక్క ఆధ్యాత్మిక చింతన లేదని, వేదాంత శాస్త్రంలో ప్రాథమిక పరిజ్ఞానం లేదని, మఠం యొక్క సాంప్రదాయంలో గాని, ఆచార వ్యవహారాలలో కానీ లేరని, వారికి పరిపాలన అర్హత ఏమాత్రం లేదని భావించినా 5వ కొడుకైన గోవింద స్వామి, హిందూ మత సాంప్రదాయంలోను, వేద శాస్త్రంలో ప్రాథమిక పరిజ్ఞానం కలిగ, మఠం యొక్క సంప్రదాయ పరిజ్ఞాన నిమిత్తము, నా వద్ద సరైన శిక్షణ కూడా పొందుతూ ఉన్నారని,వీరబ్రహ్మేంద్రస్వామి వారి ఆత్మ ప్రబోధం ప్రకారం, అతనిని నియామకం చేసానని ధార్మిక పరిషత్ కు 2018 లోనే చెప్పారనీ గురుపత్ని గారు చెప్పారు.వారు శిక్షణలో భాగంగా గోవింద స్వామికి అన్ని రకాల ఉపదేశాలు ఇచ్చారనీ గురుపత్ని చెప్పారు.పూర్వ మఠాధిపతి గారిచే నియామికం కాబడి వేద విద్యాభ్యాసం పూర్తి చేసుకుని, మంచి ప్రవచనకారునిగా,ఉపన్యాసకునిగా, గోవింద స్వామి ఎదుగుతున్నారని, వారి ఆధ్వర్యంలో వీరబ్రహ్మేంద్రస్వామి మఠం యొక్క ప్రాశస్త్యం విశ్వవ్యాప్తం అవుతుందని భావిస్తున్నట్లుగా గురుపత్ని గారు ఈ ప్రకటనలో స్పష్టం చేశారు.

# ఏపీలో జనవరిలో మరో 70 అన్న క్యాంటీన్ల ఏర్పాటు

**ఉదయం న్యూస్ ఆంధ్రప్రదేశ్ :**



ఏపీలో కూటమి ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో అన్న క్యాంటీన్ ఉండేలా ప్రభుత్వం ఏర్పాటు చేస్తోంది. ప్రస్తుతం 113 నియోజకవర్గాల్లో క్యాంటీన్లు ఉన్నాయి. మిగిలిన 62 నియోజకవర్గాల్లోనూ జనవరి నెలలో కొత్తగా ప్రారంభించనున్నారు. డిసెంబర్ నాటికి వాటిని సిద్ధం చేయనున్నారు. కాగా కూటమి ప్రభుత్వం రూ.5కే ఆహారం అందించగా ఒక్కో క్యాంటీన్లో రోజుకు మూడు పూటలా 900 మందికి పైగా అల్పాహారం, భోజనం చేస్తున్నారని అంచనా.

# ఏపీలో దూర ప్రాంతాల విద్యార్థులకు ప్రతి నెలా రూ.600.. అర్హతలు ఇవే!

**ఉదయం న్యూస్ ఆంధ్రప్రదేశ్ :**



ఏపీలో దూర ప్రాంతాల నుంచి పాఠశాలలకువచ్చే విద్యార్థులు రవాణా భత్యం పొందడానికి ప్రభుత్వం అనేక అర్హతలు నిర్దేశించింది. ఇంటికి, ప్రభుత్వ పాఠశాలకు కనీసం కిలోమీటర్ కంటే ఎక్కువ దూరం ఉన్న ఒకటో తరగతి నుంచి ఐదో తరగతి విద్యార్థులకు రవాణా భత్యం అందిస్తారు. అలాగే 6, 7,8వ తరగతి విద్యార్థులు ఈ రవాణా భత్యం పొందాలంటే స్కూలుకు, వారి ఇంటికి కనీసం 3 కి.మీ కంటే ఎక్కువ దూరం ఉండాలి. ఈ విద్యార్థులకు నెలకు రూ.600 చొప్పున మూడు నెలలకు ఒకేసారి రూ.1800 ప్రభుత్వం అందజేస్తుంది.

# ఏపీలో స్కూళ్లకు కీలక ఆదేశాలు జారీ చేసిన విద్యా శాఖ

**ఉదయం న్యూస్ ఆంధ్రప్రదేశ్ :**



ఏపీలో విద్యార్థులు మూడు రోజులకు మించి స్కూళ్లకు రాకపోతే వెంటనే తల్లిదండ్రులకు ఫోన్ చేయాలని పాఠశాల విద్యాశాఖ ఆదేశించింది. 5 రోజుల కంటే ఎక్కువ బడికి రాకపోతే (%MEO%) ఎం ఈ ఓ - (%CRP%) సి ఆర్ పి -లు ఆ విద్యార్థి ఇంటికి వెళ్లాలని సూచించింది. టీచర్లు, విద్యార్థుల హాజరుపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని తెలిపింది. టీచర్లు సెలవు పెడితే వెంటనే ప్రత్యామ్నాయం ఏర్పాటు చేయాలని అకడమిక్ పర్యవేక్షణ అధికారులతో నిర్వహించిన సమావేశంలో స్పష్టం చేసింది.

# ప్రజావాణి ఆర్జీలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కే. హైమావతి అధికారులను ఆదేశించారు




**సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్**

సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా ఐడిఓసి లోని సమావేశ మందిరంలో జిల్లా అదనపు లోకల్ బాడీస్ గరిమా అగ్రవాల్, అదనపు కలెక్టర్ రెవిన్యూ అబ్దుల్ హమీద్ లతో కలిసి ప్రజలండి వివిధ సమస్యలపై అర్జీలు స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమానికి 152 అర్జీలు వచ్చినాయి.

అంతకుముందు జిల్లా అధికారులతో నిర్వహించిన రివ్యూలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి మంగళవారం మరియు శుక్రవారం మండల ప్రత్యేక అధికారులు మండలంలో పర్యటించి సానిటేషన్, ఇందిరమ్మ ఇండ్ల ప్రగతి, వనమహోత్సవం సహ అన్ని ప్రభుత్వ ప్రధాన కార్యక్రమాల ప్రగతిని పర్యవేక్షించాలని అన్నారు.

# విద్యార్థిని పై ఆటో డ్రైవర్ చేసిన అత్యాచారాన్ని ఖండించండి

**ఉదయం న్యూస్**



అత్యాచారాలకు కారణం అవుతున్న విష సంస్కృతికి వ్యతిరేకంగా పోరాడుదాం! ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంస్థ ఆధ్వర్యంలో అత్యాచారానికి గురైన విద్యార్థినికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

ఈ సందర్భంగా పిడిఎస్ఓ నాయకురాలు నికిత మాట్లాడుతూ " బెలగల్ మండలానికి చెందిన ఓ విద్యార్థిని పత్తికొండలో ఓ హాస్టల్లో ఉండి చదువుతోంది. అనారోగ్యం పాలవటంతో తన తల్లితో కలిసి ఎమ్మిగనూరులో చికిత్స పొంది తిరిగి ఒంటరిగా హాస్టల్ కి వస్తున్న సమయంలో, ఒక ఆటో డ్రైవర్ ఆటో ఎక్కించుకొని, మాయమాటలు చెప్పి ఆమెని అడవిలోకి తీసుకెళ్లి అత్యాచారం చేయడం జరిగింది. ఈ అత్యాచారానికి పాల్పడిన ఆటో డ్రైవర్ను కఠినంగా శిక్షించాలని సబ్ కలెక్టర్ ని కోరడం జరిగింది. ఇటీవల కాలంలో రాష్ట్రంలో అత్యాచార ఘటనల పరంపర కొనసాగుతోంది. నెలల పిల్లల నుంచి ముసలి వాళ్ళ వరకు మహిళలపై జరుగుతున్న లైంగిక దాడులకు అడ్డు అదుపు లేకుండాపోతోంది. ఇలాంటి ఘటనలు జరిగిన ప్రతిసారి నిందితులు సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన వారైతే కఠినంగా శిక్షిస్తామని, కఠినమైన చట్టాలు తీసుకొస్తామని పాలకులు అంటున్నారు. కానీ ఈ అత్యాచారాలకు, లైంగిక దాడులకు మూల కారణమైన మద్యం, మత్తు పదార్థాలు, అశ్లీల సినిమాలు, వీడియోలను నిషేధించడానికి ఎటువంటి ప్రయత్నాలు చేయడం లేదు సరికదా, దగ్గరుండి మరీ పెంచి పోషిస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంస్థ (పిడిఎస్ఓ) గా కళాశాల విద్యార్థిని పై జరిగన అత్యాచారాన్ని ఖండిస్తున్నామని" తెలిపారు.

పిడిఎస్ఓ సభ్యులు శ్రావణి మాట్లాడుతూ నేషనల్ క్రైమ్ రికార్డ్ బ్యూరో నివేదిక ప్రకారం ఒక రోజుకి ఈ దేశంలో 86 మంది మహిళలపై అత్యాచారాలు జరుగుతున్నాయి. ఇది కేవలం నమోదవుతున్న కేసుల సంఖ్య మాత్రమే. ఇంకా బయటకు రాని ఘటనలు అనేకం. ఇటువంటి ఘటనలన్నింటిలో కూడా మనం పరిశీలిస్తే నిందితులంతా ఈ దారుణానికి ఒడిగట్టే ముందు అశ్లీల సినిమాలు, వీడియోలు చూసి ఉండటం లేకపోతే మద్యం, మత్తుపదార్థాలు సేవించి ఉండడము జరుగుతుంది. ఈ హత్యలు అత్యాచారాలకు మూల కారణాలైన ఈ మద్యం మత్తుపదార్థాలు, అశ్లీల సినిమాలను నిషేధించనంత కాలం ఈ అత్యాచారాలు నిర్మూలించబడవు. ' ప్రభుత్వాలు చేయవలసింది కఠినమైన చట్టాలను తీసుకురావటం మాత్రమే కాదు. వీటికి మూల కారణాలైన వీటన్నింటినీ ముందుగా నిషేధించాలని, పిడిఎస్ఓగా డిమాండ్ చేస్తున్నామన్నారు.

# కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన 2025 అతిఉత్కృష్ట సేవా పథకానికి ఎంపికైన



**సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్**

అతి ఉత్కృష్ట సేవా పథక్ ఎంపికైన త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్, మర్యాదపూర్వకంగా సిపి కలిశారు ఈ సందర్భంగా సిపి అభినందించారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ. అతి ఉత్కృష్ట సేవా పథక్ త్వరలో అందజేస్తామని తెలిపారు. ప్రతిభ కనబరిచే అధికారులను సిబ్బందిని గుర్తించి వారిని ప్రోత్సహించే విధంగా రివార్డులు, అవార్డులు, సేవా పతకాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ ప్రజల కోసం అంకితభావంతో విధులు నిర్వహించి ప్రజలకు ఎల్లవేళలా సేవలు అందించడానికి అందుబాటులో ఉండాలని తెలిపారు. మరియు ప్రతి ఒక్కరూ ఫంక్షనల్ వర్టికల్ వారిగా పోటీపడి విధులు నిర్వహించి రివార్డులు, అవార్డులు పొందాలని సూచించారు. కష్టపడి అంకితభావంతో విధులు నిర్వహించే వారికి ఏదో ఒక రోజు తప్పకుండా డిపార్ట్మెంట్లో గుర్తింపు ఉంటుందని తెలిపారు. ఇలాంటి రిమార్క్ లేకుండా 25 సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసుకున్న విద్యాసాగర్ కు సేవా పథకానికి ఎంపిక కావడం జరిగింది.

# గురజాలలో మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు



**వేడుకలలో పాల్గొన్న ఎమ్మార్పీఎస్ నాయకులు**

**గురజాల, ఉదయం న్యూస్, జూలై 07 :**

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, మహాజన నేత పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు గురజాల మండలం టౌన్ లో ఎమ్మార్పీఎస్ దిమ్మ దగ్గర జండా ఆవిష్కరణ జరిగింది. 31వ ఆర్భవం దినోత్సవం పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ 60వ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి వృద్ధాశ్రమంలో కాయలు, పండ్లు వృద్దలకు పంచి పెట్టినారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి గురజాల నియోజక అధ్యక్షుడు మీసాల బాబు మాదిగ, మాజీ జెడ్పిటిసి శ్యామ్ మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ కత్తి ప్రాసంగి మాదిగ, గురజాల నియోజవర్గం అధ్యక్షుడు రాంబాబు, టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షుడు వంశి, చింతకాయల దానయ్య, జనసేన కళ్యాణ్, గురజాల నియోజకవర్గ అధ్యక్షురాలు అడ్లమూడి కోటేశ్వరి, పిడుగురాళ్ల మండల అధ్యక్షురాలు రేపక్క టిడిపి ఎస్సీ సెల్ వంశి మాదిగ, ఎమ్మార్పీఎస్ ఎన్నో ఉద్యమాలు ఎన్నో పోరాటాలు ఎస్సీ వర్గీకరణ ఏబీసీ సాధించాం అని అన్నారు. వికలాంగులకు 6వేలు పింఛన్, వృద్ధులకు, ఒంటరి మహిళలకు 4వేలు పింఛన్, ఆరోగ్యశ్రీ కార్డు, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ, ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల ప్రమోషన్ ఉద్యమ పోరాటం వల్లే సాధించాం అని ఈ సందర్భంగా పాల్గొన్న నాయకులు పేర్కొన్నారు.

## పీర్ల నిమజ్జనానికి భారీగా తరలివచ్చిన గ్రామ ప్రజలు

**ఉదయం న్యూస్:**



భక్తిశ్రద్ధలతో ముస్లింలు మొహర్రం కార్యక్రమాలు నిర్వహించారు. నంద్యాల జిల్లా నందికొట్కూరు మండలం బ్రాహ్మణ కొట్కూర్ గ్రామంలో పీర్ల నిమజ్జనానికి భారీగా కులమతాలకు అతీతంగా ప్రజలు వచ్చి భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు చేశారు. మర్కస్ మసీద్ పీర్ల చావిడి వద్ద పఠాన్ గౌస్ ఖాన్ ( ముజావర్లు ) , ఎస్ రబ్బానీ భాష, ఎస్ సయ్యద్ బాషా, వారి కుటుంబ సభ్యులు పాల్గొని శోక తపత్త హృదయాలతో ప్రార్థనలు చేశారు. వారు పాతేహాలు నిర్వహించిన అనంతరం మొహర్రం ఊరేగింపు ప్రారంభమయింది. అమరులైన ఇమామ్ హుస్సేన్ వారి కుటుంబ సభ్యులను స్మరించుకుంటూ ఊరేగింపులో పాల్గొన్నారు. పీర్ల వెంట విషాద గీతాలు పాడుకుంటూ మాతంలో పాల్గొన్నారు. గ్రామంలోని ప్రజలతోపాటు వివిధ గ్రామాల నుంచి భారీ సంఖ్యలో ప్రజలు ఈ విషాదా ఉత్సవాలను మాతమును, మిద్దెలు, మేడలపై ఎక్కి తిలకించారు.

# వివక్ష లేని సమాజస్థాపనే యం ఆర్ పి యస్ లక్ష్యం

**కౌతాళం మండలం వివిధ గ్రామాల్లో ఘనంగా మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు**

**కౌతాళం ఉదయం న్యూస్::**



సమాజంలో దళితులు పై వివక్ష లేని సమాజ స్థాపనే మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి లక్ష్యం అని మాదిగ ఎంప్లాయి ఫెడరేషన్ నాయకులు ఆరేకంటి భాస్కర్, మంత్రాలయం నియోజకవర్గం యం ఆర్ పి యస్ ఇన్ చార్జి బండారి హనుమంతు అన్నారు వారు కౌతాళం మండలం బదినేహాల్,ఏరిగేరి,బాపురం,లింగలదిన్ని, గ్రామాలలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా యం ఆర్ పి యస్ జెండా ఆవిష్కరణ చేశారు యం ఆర్ పి యస్ సీనియర్ నాయకులు సల్మాన్ రాజు అధ్వర్యంలో మండల అధ్యక్షులు గుడికంభాలి ఆనంద్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన యం ఇ ఎఫ్ నాయకులు భాస్కర్, నియోజకవర్గం ఇన్చార్జి బండారి హనుమంతు మాట్లాడుతూ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి 30 సంవత్సరాలు అనేక పోరాటాలు చేసి ఎ బి సి డి వర్గీకరణ సాధించింది అని బడుగు బలహీన వర్గాల కోసం డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం పని చేస్తుంది అని వారు అన్నారు అనంతరం మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపకులు శ్రీ పద్మశ్రీ మందా క్రిష్ణ మాదిగ జన్మదిన సందర్భంగా కేక్ కటింగ్ చేసి శు భాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో యం ఆర్ పి యస్ జిల్లా నాయకులు రాజు,యం యస్ పి మండల అధ్యక్షులు శంకర్,బదినేహాల్ చిన్న,వీరేష్, రమేష్,యం ఆర్ పి యస్ మండల ఉపాధ్యక్షులు ఏరిగేరి విరేష్,ప్రదాన కార్యదర్శి రామాంజనేయులు, బిజేపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ విజయ్ కుమార్, ఆనంద్,శివ,లింగలదిన్ని నాగరాజు, సంపత్,బాపురం నాయకులు తదితరులు పాల్గొన్నారు

# నేడు పత్తికొండ నందు వైసిపి నియోజకవర్గ విస్తృత సమావేశం

**తుగ్గలి: ఉదయం న్యూస్:**



నేడు నియోజకవర్గ కేంద్రమైన పత్తికొండ లోని గోపాల్ ప్లాజా నందు మంగళవారం రోజున ఉదయం 10 గంటలకు వైఎస్ఆర్సిపి నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం మాజీ ఎమ్మెల్యే శ్రీ దేవి అధ్యక్షతన జరుగుతున్నట్లు వైఎస్ఆర్సిపి జిల్లా ఉపాధ్యక్షులు జిట్టా నాగేష్ యాదవ్,తుగ్గలి మండల వైసీపీ కన్వీనర్ గోపాల్ రెడ్డి లు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సమావేశానికి వైసీపీ జిల్లా అధ్యక్షులు ఎస్.వి మోహన్ రెడ్డి, కర్నూల్ పార్లమెంటు అబ్జర్వర్ గంగుల ప్రభాకర్ రెడ్డి హాజరవుతారని వారు తెలిపారు. కావున మండలంలోని గల వైఎస్ఆర్సిపి ప్రజా ప్రతినిధులు,నాయకులు, కార్యకర్తలు ఈ సమావేశానికి హాజరై విజయవంతం చేయాలని వారు తెలియజేశారు.

# లోయర్ మానేరు డ్యాం పరిసరాల్లో కార్యక్రమంలో మొక్కలు నాటిన మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి

**కరీంనగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



వన మహోత్సవంలో భాగంగా వాకింగ్ ట్రాక్ వద్ద 2 వేలకు పైగా మొక్కలు నాటిన మహిళలు

ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, సాట్ చైర్మన్ శివసేన రెడ్డి,కలెక్టర్ పమేలా సత్పతి, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, ఇతర ముఖ్య నేతలు, అధికారులు మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజేంద్ర నగర్ వ్యవసాయ విశ్వ విద్యాలయంలో మొక్కలు నాటి వన మహోత్సవం కార్యక్రమాన్ని ప్రారంభించారు.

మన ప్రాంతమంతా పచ్చదనం తో కాలుష్య రహితంగా మంచి వాతావరణంలో ఉండాలంటే మొక్కలు నాటాలి

మనం పిల్లలని పెంచుకునే విధంగా మొక్కలను పెంచుకోవాలి.

బర్త్ డే లకు, పెళ్లి రోజులకు, ప్రత్యేక రోజులకు మొక్కలు నాటాలి.

ఒక మొక్కను నాటి దానిని పెంచడం ఒక బాధ్యత గా పిల్లలని పెంచినట్టు పెంచాలి.

దేశ రాజధాని ఢిల్లీలో రోజురోజుకు పెరుగుతున్న కాలుష్యంతో అక్కడ ఉండే పరిస్థితి లేదు

తెలంగాణ లో కాలుష్య రహితంగా ఉండాలని ప్రభుత్వాలు అనేక నిర్ణయాలు తీసుకుంటున్నాయి.

మొక్కలు నాటడానికి వన మహోత్సవం కార్యక్రమం ద్వారా ప్రతి గ్రామంలో వార్డు లో ఖాళీ ప్రదేశాల్లో మొక్కలు నాటాలి.మొక్కలు నాటడమే కాదు వాటిని సంరక్షించాలిజిల్లాలో ప్రతి గ్రామంలో మొక్కలు నాటాలి అందరూ సామాజిక బాధ్యతగా తీసుకొని అందరూ పాల్గొనాలి.రాజకీయ నాయకులు, అధికారులు, మహిళా సంఘాలు మొక్కలు నాటాలిమొక్కలు నాటేల అధికారులు విద్యార్థులకు ప్రజలకు అవగాహన కల్పించాలి.

# భక్తి శ్రద్ధలతో మొహరం వేడుకలు

**-కౌతాళం ఉదయం న్యూస్**



త్యాగాలకు ప్రతీకగా, కుల మతాలకు ము అతీతంగా మొహర్రం వేడుకలు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఆదివారం కౌతాళం, కామవరం, బాధినేహాల్, నడిచాగి.తదితర గ్రామాలలో పీర్లను ఊరేగించారు. హసన్ హుస్సేన్ ఇమామ్ ఏ ఖాసిం, అక్బర్ వలి తదితర పేర్లను ముందుగానే శ్రీ జగద్గురు ఖాదర్ లింగ స్వామి దర్గా ఆవరణంలోకి చేరుకున్నారు. దర్గా పీఠాధిపతులు శ్రీ సయ్యద్ మున్నా పాషా ఆధ్వర్యంలో ఊరేగింపుగా తీసుకెళ్లారు. పీర్ల ఊరేగింపు తిలకించడానికి భారీ ఎ సంఖ్యలో భక్తులు తరలివచ్చి ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం కర్బల మైదానంలో దఫన్ కార్యక్రమం నిర్వహించి మొహర్రం ముగింపు కార్యక్రమం చేపట్టారు. అనంతరం వారి త్యాగాలను స్మరిస్తూ దుఃఖ సాగరంతో స్థానానికి చేరుకున్నారు. సోమవారం మండల పరిధిలో బాపూరాం రౌడూర్, బంటకుంట హల్వి,సులేకేరి, పొదల కుంట. ఏరిగేరి. తదితర గ్రామాల్లో మొహరం వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించి రొట్టెలు పంచుకున్నారు.

ఉదయం
ఎడిటర్ : సి. శేఖర్ యం



# జూలై 9న జరిగే దేశ వ్యాపిత సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

**పొన్నూరు, ఉదయం న్యూస్, జూలై 07 :**




కేంద్ర ప్రభుత్వం కార్మికులకు అనుకూలమైనటువంటి 40 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్ గా మార్చి యజమానుకు అనుకూలముగా చేసినందుకు నిరసనగా సోమవారం గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణము ఐలాండ్ సెంటర్ నందు భవన నిర్మాణ కార్మికులు ధర్నా నిర్వహించారు. ధర్నాకు పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు గుమ్మడి రోశయ్య అధ్యక్షత వహించగా, ఏఐటీయూసీ పొన్నూరు నియోజకవర్గ అధ్యక్షులు ఆరేటి రామారావు మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన లేబర్ కోర్స్ వల్ల కార్మికులకు తీవ్రమైన అన్యాయం జరుగుతుందని దానిని వ్యతిరేకిస్తూ దేశవ్యాప్తంగా జూలై 9వ తేదీన అన్ని రంగాలకు సంబంధించిన కార్మికులు ఉద్యోగులు పెద్ద ఎత్తున సమ్మెలో పాల్గొంటున్నారని పొన్నూరులో కూడా కార్మిక వర్గం ఉద్యోగులు భారీ సంఖ్యలో జూలై 9వ తేదీన సమ్మెలో పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలని అన్నారు. ఏఐటీయూసీ గుంటూరు జిల్లా కౌన్సిల్ మెంబర్ గుంటూరు ఏడుకొండలు మాట్లాడుతూ, భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు అనేక పోరాటాల ద్వారా సాధించుకున్నామని ఆ సంక్షేమ బోర్డు ద్వారా గతంలో గత ప్రభుత్వాలు రాజశేఖర్ రెడ్డి ఉన్నప్పుడు గానీ, చంద్రబాబు నాయుడు ఉన్నప్పుడు గానీ కార్మికులకు సంక్షేమ బోర్డు నుండి ఆర్థిక సహాయం ఇచ్చారని గత ప్రభుత్వ కాలము నుండి కార్మికులకు సంక్షేమ బోర్డు నుండి ఏమి ఇవ్వలేదని, ఇప్పుడు సంక్షేమ బోర్డులో నిధులు వాడుకొని కార్మికులకు అన్యాయం చేస్తున్నారని అన్నారు. రాడ్ బెండింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు మిక్కిలి జాన్ మాట్లాడుతూ, గత ప్రభుత్వం ఇవ్వలేని 46 వేల క్లైములను లను మేము పరిష్కరిస్తామని భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డుని పునరుద్ధరిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం కార్మికులకు న్యాయం చేయకుండా అన్యాయం చేస్తుందని అన్నారు సంక్షేమ బోర్డుని కాపాడుకునేంతవరకు మా పోరాటం కొనసాగుతుందని అన్నారు. కార్పెంటర్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు శ్రీనివాసరావు మాట్లాడుతూ, ఎక్కడో ఒకచోట పవన్ కళ్యాణ్ ఆయన నియోజకవర్గంలోని ఎలక్ట్రిషన్కు 40 మందికి మాత్రమే కిట్లు ఇచ్చారని రాష్ట్రంలో ఉన్న మిగతా కార్మికులంతా కూడా భవన నిర్మాణ కార్మికులే కాబట్టి ఆయన ఇచ్చినటువంటి వాగ్దానం మేరకు సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు శివాజీ, సూరిబాబు, కోటేశ్వరరావు, రామయ్య, రాడ్ బెండింగ్ యూనియన్ నాయకులు సంజీవరావు, సుబ్బారావు, పెయింటింగ్ యూనియన్ నాయకులు హెబ్రీజర్ బాబు, రంగా తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఐలాండ్ సెంటర్ నుండి బైక్ ర్యాలీ కూరగాయల మార్కెట్ ఎమ్మార్వో ఆఫీస్ మీదుగా ఏపీఎస్ఆర్టీసీ డిపో వరకు తిరిగి ఎస్ పి పి రోడ్ గుండా ఐలాండ్ సెంటర్ కు చేరింది. జులై 9వ తేదీన జరిగే దేశదేపిత సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డుని కాపాడుకుంటామని కార్మికులు ప్రతిజ్ఞ చేశారు.

# విద్యార్థి ఉత్తమ ప్రతిభ కనబర్చారు.

**ఉదయం న్యూస్ చాగలమర్రి**



దేశవ్యాప్తంగా ఇనిస్టిట్యూట్ ఆఫ్ చార్టెడ్ అకౌంట్స్ ఆఫ్ ఇండియా వారు నిన్న విడుదల చేసిన సిఏ ఫైనల్ ఫలితాల్లో చాగలమర్రి విద్యార్థి ఉత్తమ ప్రతిభ కనబర్చారు. చాగలమర్రి జామియా మసీదు వీధికి చెందిన ఆటో డ్రైవర్ ఖాజీ అబ్దుల్ జలీల్ కుమారుడు ఖాజీ అబ్దుల్ సలాం చార్టెడ్ అకౌంట్ ఫైనల్ ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించారు. కాగా సలాం పదవతరగతి వరకు పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో విద్యాభ్యాసం చేసారు. అబ్దుల్ సలాం సిఏ ఫైనల్ ఉత్తీర్ణత సాధించడం పట్ల తల్లితండ్రులు , బంధువులు పలువురు స్నేహితులు, గ్రామస్తులు అభినందించారు. మధ్య తరగతి కుటుంబంలో జన్మించిన తమ కుమారుడు ఉన్నత చదువుల కోసం ఎన్నో ఇబ్బందులు ఎదురైనా తాము కష్టపడి చదివించినందుకు మా కష్టం ఫలించిందని తల్లిదండ్రులు పేర్కొన్నారు.

# గ్రామంలో మొహర్రం వేడుకలు

**ఉదయం న్యూస్ చాగలమర్రి**



చాగలమర్రి మండలంలోని ముత్యాలపాడు గ్రామంలో మొహర్రం వేడుకల సందర్భంగా కొలువుదీరిన ప్రధాన పీరు లాలుస్వామిని సోమవారం సాంప్రదాయబద్ధంగా ఊరేగింపు చేశారు. లాలుస్వామిని పురవీధుల గుండా భారీ జనసందోహం మధ్య హిందూ, ముస్లీం సోదరులు పరస్పరంగా ఒకరికి ఒకరు గంధం చల్లుకుంటూ డప్పు, మేళాలతో ఊరేగింపును ఘనంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి లాలుస్వామి ఊరేగింపును తిలకించారు. అనంతరం మకానం వద్ద పిల్లలు, పెద్దలు, మహిళలు ఫాతేహాలు చేశారు. ఊరేగింపు అనంతరం పీర్లను శుద్ధి చేసి పెట్టెలో భద్రపరిచారు. ఎస్సై సురేష్ నాయుడు అధ్వరంలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో లాలుస్వామి మకానం కమిటీదారులు సయ్యద్ భై గారి రసూల్, మాబు సుబహాని, సయ్యద్ షరీఫ్, రసూల్ బాషా మరియు సయ్యద్ బ్రదర్స్ పాల్గొన్నారు...

## రోడ్ యాక్సిడెంట్ లో మృతి చెందిన వైద్య విద్యార్థి కుటుంబీకులకు 40 లక్షల పరిహారం..!!

**...నంద్యాల ఉదయం న్యూస్, జూలై 07 :**



పట్టణ శివారులోని శాంతిరాం మెడికల్ కళాశాలలో చదువుతున్న మృతి చెందిన వైద్య విద్యార్థి కుటుంబీకులకు చోళ మండల ఇన్సూరెన్స్ కంపెనీ వారు 40 లక్షల పరిహారాన్ని అందించారని పిటిషనర్ తరపు న్యాయవాది బోయ సుబ్బరాయుడు తెలిపారు..!!

...శాంతిరాం మెడికల్ కళాశాల సమీపంలో గత సం"క్రితం మోటార్ సైకిల్ పై వెళ్తున్న ఇద్దరు వైద్య విద్యార్థులను వెనుక లారీ ఢీ కొనడం వల్ల జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక విద్యార్థి మృతి చెందగా,మరో వైద్య విద్యార్థి రెండు కాళ్లు కోల్పోడం జరిగింది..!!

..అయితే రెండు కళ్ళు కోల్పోయిన వైద్య విద్యార్థికి 75 లక్షల నష్ట పరిహారాన్ని గతంలోనే చోళ మండల కంపెనీ వారు కోర్టు ద్వారా బాధితునికి అందజేయడం తెలిసిన విషయమే..!!

..అయితే ఈ రోజు మృతి చెందిన మరో వైద్య విద్యార్థి అమరావతి పర్వేజ్ కుటుంబ సభ్యులకు అదే చోళ మండల కంపెనీ వారు 40 లక్షల రూపాయల చెక్కును అందజేశారు..!!

...మోటార్ వెహికల్ ప్రమాద యాక్ట్ ప్రకారం తన క్లైంట్లు అయిన ఒక వైద్య విద్యార్థి రెండు కాళ్ళు పోగొట్టుకోవడం మరియు మరో క్లైంట్ చనిపోవడం వల్ల వారి కుటుంబానికి తీవ్ర అన్యాయం జరిగిందని న్యాయవాది బోయ సుబ్బరాయుడు కోర్టుకు విన్నవించడం జరిగింది..!!

...న్యాయవాది బోయ సుబ్బరాయుడు కోర్టుకు తెలిపిన విధానాన్ని బట్టి,కోర్టు మృతి చెందిన వైద్య విద్యార్థి కుటుంబానికి తీవ్ర అన్యాయం జరిగిందని భావించి,ఇన్సూరెన్స్ కంపెనీ చేత 40 లక్షల చెక్కుకు పరిహారంగా ఇప్పించడం జరిగింది..!! చోళ మండల ఇన్సూరెన్స్ కంపెనీ వారు పిటీషనర్ తరపు న్యాయవాది బోయ సుబ్బరాయుడు,చోళ మండల ఇన్సూరెన్స్ తరపు న్యాయవాది విజయ్ శేఖర్ రెడ్డి,చనిపోయిన వైద్య విద్యార్థి కుటుంబానికి ప్రమాద పరిహారంగా 40 లక్షల చెక్కును అందించారు..!!..తనకు కోర్టు ద్వారా న్యాయం జరిగిందని భావించిన వైద్య విద్యార్థి అమరావతి పర్వేజ్ కుటుంబ సభ్యులు న్యాయ స్థానానికి మరియు న్యాయవాది బోయ సుబ్బరాయుడుకు కృతజ్ఞతలు తెలిపాడు..!!.కర్నూలు,ఆళ్లగడ్డ మరియు నంద్యాల్లో యాక్సిడెంట్ బాధితులకు 2 కోట్ల 40 లక్షల రూపాయలను న్యాయవాది బోయ సుబ్బరాయుడు ఈ రోజు ఇప్పించడం జరిగింది..!! ..యాక్సిడెంట్ జరుగ్గానే బాధితుల పక్షాన నిలబడి పోలీస్ అధికారులతో మాట్లాడి,తక్షణ సహాయంగా కొంత డబ్బులు భాదితులకు అందించి సరైన సమయంలో వారికి డబ్బులు వచ్చేలా ప్రయత్నించటమే ఆ న్యాయవాది విధి అని పలువురు మేధావులు హర్షం వ్యక్తం చేస్తున్నారు..!!



# దేశవ్యాపిత సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

**నరసరావుపేటలో బైక్ ర్యాలీ నిర్వహించిన నాయకులు**

**నరసరావుపేట, ఉదయం న్యూస్, జూలై 07 :**

కార్మిక చట్టాల రక్షణ కోసం లేబర్ కోడ్లను రద్దు చేయాలని ఈనెల తొమ్మిదిన జరుగుతున్న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సోమవారం జిల్లా కేంద్రమైన నరసరావుపేట లో మున్సిపల్ కార్యాలయం వద్ద నుండి ఆర్టీసీ బస్టాండ్ వరకు కార్మికుల బైక్ ర్యాలీ జరిగింది. ఈ ర్యాలీలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు నాయక్ ఉపాధ్యక్షులు గుంటూరు విజయకుమార్ జిల్లా కోశాధికారి డి శివకుమారి, సిలార్, మసూద్, షేక్ చిన్న అల్లా బక్షు, కిరణ్, సైదా, గూడ సామ్రాజ్యం, పిడియం నాయకులు వై. వెంకటేశ్వరరావు, నల్లపాటి రామారావు, బి శ్రీను, సిఐటియు నాయకులు యం. రాంబాబు, పులిగుజ్జు జాన్, ఐజాక్, దేవదానం, ఇంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## మందా కృష్ణ మాదిగ గారి 60 వ పుట్టినరోజు శుభ సందర్భంగా

**ఉదయం న్యూస్ చాగలమర్రి**



%MRPS% వ్యవస్థాపక అధ్యక్షులు మాన్యశ్రీ మందా కృష్ణ మాదిగ గారి 60 వ పుట్టినరోజు శుభ సందర్భంగా మరియు %MRPS% ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా చాగలమర్రి మేజర్ గ్రామపంచాయతీ నందు చాగలమర్రి పెద్దాయన టీడీపీ రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు %MS% అన్సర్ బాషా గారు మరియు టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి అల్లంసా గారి హనీఫ్ గారు పాల్గొని మాదిగ జాతికి మందకృష్ణ మాదిగ గారు చేసినటువంటి కృషి సేవలు మరియు %MRPS% వర్గీకరణలో సాధించినటువంటి విజయాలను తెలియజేస్తూ గాంధీ సెంటర్ నందు జెండా ఆవిష్కరణ మరియు కేక్ కట్ చేసి సంబరాలు చేసుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు .వేణు గోపాల్ మాదిగ. మండల కన్వీనర్ సంజీవ రాయుడు. నర్సి గల ప్రకాష్. రాజేష్. విజయ్. రంగన్న. బాల ఓబయ్య. చెంచు గల ప్రశాంత్. లక్ష్మీనారాయణ. శివ. ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది

## చింతపల్లి హెచ్.ఎన్.టిసి కార్మికుల డిమాండ్ల సాధనకు సమ్మెకు సిద్ధం.



**చింతపల్లి/అరకులోయ ఉదయం న్యూస్/**

చింతపల్లి మండలంలోని

హెచ్ఎన్ టిసి కార్మికుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం జూలై 9 న దేశ వ్యాప్త సమ్మెలో హెచ్ఎన్ టి సి కార్మికులు పాల్గొంటున్నట్లు ప్రకటించిన సిఐటియు నాయకులు సాగిన చిరంజీవి తెలిపారు ఈ సందర్భంగా సిఐటియు నాయకులు చిరంజీవి మాట్లాడుతూ హెచ్ఎన్ టీ సీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కార్మికులకు నష్టదాయకమైన లేబర్ కోళ్లను రద్దు చేయాలని పర్మిట్ చేయాలని తదితర డిమాండ్లపై దేశవ్యాప్తంగా జూలై 9న సమ్మెలో ప్రజా ప్రదం చేయాలని కరపత్రాలు పంచారు. డిమాండ్స్. లేబర్ కోడ్స్ రద్దు చేయాలని ఐటిడిఏ డైల్వేజి కార్మికులకు పీఎఫ్ ఇ ఎస్ ఐ సౌకర్యం కల్పించాలని సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని. కార్మికులు అందరికీ రెగ్యులర్ చేయాలని మృతి చెందిన కార్మికుల కుటుంబానికి ఒకరికి ఉద్యోగం ఇచ్చి ఎక్స్రేషియా ఇవ్వాలని. డిమాండ్లతో జూలై 9న జరుగుతున్న దేశవ్యాప్తంగా సమ్మెలో పాల్గొవాలని అని అన్నారు. ఈ కార్యక్రమానికి. హెచ్ఎన్ టిసి కార్మికులు పాల్గొన్నారు.

## అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి అన్నదాత సుఖీభవ పథకం వర్తింపు

**మద్దికేర:ఉదయం న్యూస్:**



అర్హత కలిగిన ప్రతి ఒక్క రైతుకు అన్నదాత సుఖీభవ పథకం వర్తిస్తుందని మద్దికేర మండల వ్యవసాయ అధికారి రవి తెలియజేశారు.సోమవారం రోజున ఆయన మాట్లాడుతూ మండలంలోని గల ఇనాం భూములకు అన్నదాత సుఖీభవ పథకం వర్తిస్తుందని ఆయన తెలియజేశారు.రీ సర్వే పూర్తయిన గ్రామాలలో అర్హత కలిగి ఉండి జాబితాలో పేరు లేకపోతే,అటువంటి రైతులు తమ పరిధిలోని గల రైతు సేవ కేంద్రాలలో అర్జీ అందజేయాలని ఆయన తెలియజేశారు.అదేవిధంగా ఖరీఫ్ సీజన్ ప్రారంభమైనందున రైతులకు సరిపడా ఎరువులు ప్రైవేట్ డీలర్ల యందు,రైతు సేవా కేంద్రాల యందు,సహకార సొసైటీల యందు సమకూర్చినట్లు ఆయన రైతులకు తెలియజేశారు.ఫర్టిలైజర్ షాప్ ల యందు ఎరువులు గాని మరియు విత్తనాలు గాని ఎమ్మార్పీ ధరలకే అమ్మాలని,నిబంధనలను అతిక్రమించి అధిక ధరలకు అమ్మితే సంబంధిత డీలర్లపై తగు చర్యలను తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఎవరైనా అధిక ధరలకు అమ్మితే రైతులు వ్యవసాయ అధికారులకు సమాచారం ఇవ్వాలని మండల వ్యవసాయ అధికారి రవి తెలియజేశారు.

# పేద గుండె కోసం కదిలిన ఆపన్న హస్తాలు

**శంకర్ కుటుంబానికి స్వయం రక్షక సేవ గ్రూపు ద్వారా 25000 రూపాయలు అందజేత.**

**తుగ్గలి:ఉదయం న్యూస్:**



కూలీ పనికి వెళ్తే గాని పూటగడవని పేద గుండెకు ఆర్థిక సహాయం అందించడానికి ఆపన్న హస్తాలు ముందుకు వచ్చాయి.ఆ నిరుపేద కుటుంబానికి అక్షరాల 25 రూపాయలను స్వయం రక్షక సేన గ్రూపు తరఫున అందజేశారు.వివరాలలోకి వెళ్ళగా తుగ్గలి మండల పరిధిలోని గల చెన్నంపల్లి గ్రామం నందు శంకర్ అనే వ్యక్తి కూలీ పనులకు వెళ్తూ వచ్చే డబ్బుల ద్వారా తన కుటుంబాన్ని పోషించుకునేవాడు.ఇటీవల కాలంలో కుటుంబ బాధ్యతలు మోసే శంకర్ పక్షవాతం బారిన పడడంతో,కూలీ పనులకు వెళ్లలేక కుటుంబాన్ని ఆర్థికంగా పోషించుకోలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాడు.చివరకు వారు నివసించే ఇంటికి అద్దె కూడా చెల్లించలేని నిస్సహాయక స్థితిలో ఆ కుటుంబం ఉంది.ఇటీవల శంకర్ మరియు వారి కుటుంబ సభ్యులు చెన్నంపల్లి గ్రామంలో గల జయచంద్ర, రాజేంద్ర గౌడ్ ల వద్దకు చేరుకొని వారి ఆర్థిక పరిస్థితిని వివరించి తమ కుటుంబ పోషణ కొరకు ఆర్థిక సహాయం కోసం వారు అభ్యర్థించారు.ఈ క్లిష్ట పరిస్థితులలో వెంటనే స్పందించిన వారు నాయకత్వం వహించి దాతల మంచి మనసుతో శంకర్ కుటుంబానికి స్వయం రక్షక సేన గ్రూపు ద్వారా 25 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని ఆదివారం రోజున శంకర్ మరియు వారి కుటుంబ సభ్యులకు గ్రామ పెద్దల సమక్షంలో అందించారు.ఈ సందర్భంగా జయచంద్ర,రాజేంద్ర లు మాట్లాడుతూ ప్రస్తుత యువత మానవతా విలువలతో కూడిన దేశాన్ని నిర్మించాలని,ఆర్థికంగా మరియు ఆరోగ్య సమస్యలతో ఇబ్బందులకు గురవుతున్న పేద ప్రజలకు ముందుండి ఆదుకోవాలని వారు తెలియజేశారు.దేశం మరియు ప్రజల గురించి ఆలోచించి సామాజిక కార్యకలాపాలలో పాలుపంచుకోవాలని వారు తెలియజేసారు.నేటి యువతే దేశానికి ప్రగతి బాటలు వేయాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తిమ్మప్ప గౌడ్,ఉరుకుంద గౌడ్,రంజాన్ వలి,శవాషప్ప,సుధాకర్ మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అధికారులకు వినతి పత్రం ఇచ్చినా కూడా, పట్టించుకోవడం లేదు....???

**కర్నూలు జిల్లా (ఉదయం న్యూస్)**




సోమవారం:- %DSF% జిల్లా అధ్యక్షుడు ధనపురం ఉదయ్ మాట్లాడుతూ పోయిన సోమవారం %PGRS% లో వినతి పత్రం ఇచ్చినా కూడా అధికారులు స్పందించలేదు. ఇప్పటికైనా ధనాపురం గ్రామంలో హై స్కూల్ పాఠశాలకు వందల మంది విద్యార్థులు చదువుకోడానికి వస్తున్నారు. కానీ అక్కడ బారి కేడ్లు లేనందువల్ల వాహనాలు అతివేగంగా రావడం వల్ల విద్యార్థులు పాఠశాలకు వెళ్లేటప్పుడు వచ్చేటప్పుడు ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది... కావున పాఠశాల ఆవరణ రోడ్డు మార్గంలో బారి కేడ్లు ఏర్పాటు చేయాలని, చెప్పినా కూడా అధికారులు ఇప్పటికీ నిర్లక్ష్యం చూపిస్తూ కాలయాపన చేస్తున్నారు విద్యార్థుల పట్ల ఎందుకింత నిర్లక్ష్యం విద్యార్థులు రోడ్డు మార్గంలో దాటేటప్పుడు విద్యార్థులకు ఏమైనా జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారు.... ఇప్పటికైనా విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని ధనాపురం హైస్కూల్ పాఠశాల ఆవరణ రోడ్డు మార్గంలో బారి కేడ్లు ఏర్పాటు చేయాలని, లేనిపక్షంలో విద్యార్థులను రోడ్డెక్కించి ధర్నాకు దిగేందుకు సిద్ధమవుతామని మరొక్కసారి అధికారులకు చెప్పడం జరిగింది... ఈ కార్యక్రమంలో డి.ఎస్.ఎఫ్ నాయకులు వినోద్ మురళి కిరణ్ రవి తదితరులు పాల్గొనడం జరిగింది.

## ముఖ్యమంత్రి చంద్రబాబుతోనే అభివృద్ధి సాధ్యం

**సుక్రపుట్టులో తొలి అడుగు ఇంటింటా ప్రచారం**

**రాష్ట్ర జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్**

**(అరకులోయ.ఉదయం న్యూస్)**



సూపర్ సిక్స్ పథకాలను ఎన్నికల్లో ఇచ్చిన హామీలను పక్కగా అమలు చేస్తామని రాష్ట్ర జిసిసి చైర్మన్ శ్రావణ్ కుమార్ పేర్కొన్నారు. సుపరి పాలన తొలి అడుగు కార్యక్రమములో భాగంగా బోయిన పొత్తి ఆధ్వర్యంలో డుంబ్రిగూడ మండలం సుక్రపుట్టు గ్రామంలో సోమవారం రోజున పాల్గొన్నారు. గత ఐదేళ్లలో జగన్ రాష్ట్రాన్ని ఆర్థికంగా విచ్చిన్నంగా చేశారన్నారు. మాట్లాడుతూ ఇంటింటా ప్రచారంలో సంక్షేమ పథకాలు ప్రజలకు టిడిపి ఎప్పుడు అండగా ఉంటుందని కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు. ప్రభుత్వం ఏడాది పాలనలోనే అభివృద్ధి సంక్షేమంపై దృష్టి సారించి ప్రజలకు సుపరిపాలన అందిస్తోందని అరకు పార్లమెంట్ కోశాధికారి పాడేరు మండలం ఎన్నికల అబ్జర్వర్ వంతల నాగేశ్వరరావు అన్నారు. ఇంటింటా కరపత్రాలు పంచుతూ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. అలాగే ప్రజలు శుక్రపుట్టు గ్రామంలో నెలకొన్న సమస్యలు ఎన్టీఆర్ హౌసింగ్ పెన్షన్ డ్రైనేజ్ జిసిసి చైర్మన్ దృష్టికి తీసుకొచ్చారు. ఈ కార్యక్రమంలో డుంబ్రిగూడ మండల సబ్ ఇన్స్పెక్టర్ పాపి నాయుడు పోలీస్ సిబ్బంది టిడిపి మాజీ మండల పార్టీ అధ్యక్షులు తుడుము సుబ్బారావు సర్పంచులు బాకురు వెంకటరమణ పాంగి పాండురంగ మాజీ సర్పంచ్ బోయిన పొత్తి మాజీ జెడ్పిటిసి సాగేని సుబ్బారావు డుంబ్రి గూడ మండల ఎన్నికల అబ్జర్వర్ రాము హరి బారికి నరసయ్య క్లస్టర్ ఇన్చార్జి రూడీ త్రినాధ్ టి.ఎన్.టియు మండ్యాగురు స్వామి మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు గొల్లూరి ప్రసాద్ యూనిట్ ఇన్చార్జి యూత్ లీడర్ సాకేరి గోవింద్ జగ్గయ్య నోగేలి అర్జున్ సాకేరీ .సుమన్ ఎస్.ధర్మ కె.సుందర్ కార్యకర్తలు పాల్గొన్నారు

# గాలివీడు: భార్య కాపురానికి రాలేదని భర్త ఆత్మహత్య



తన భార్య కాపురానికి రాలేదని ఓ వ్యక్తి చేసుకున్నట్లు ఆత్మహత్య ఎస్ఐ రామకృష్ణ తెలిపారు. అరవిడు పంచాయతీ మల్లసానివాళ్లపల్లెకు చెందిన తుపాకుల గోపాల్ మద్యానికి బానిసై కుటుంబాన్ని పట్టించుకోకపోవడంతో అతని భార్య రమణమ్మ పుట్టింటికి వెళ్లిపోయింది. ఆమె కాపురానికి రాకపోవడంతో ఉరి వేసుకొని ఆదివారం రాత్రి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటనపై కేసు నమోదు చేశారు.

## వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విస్తృత స్తాయి సమావేశం

**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**



వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు ఆళ్లగడ్డ స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విస్తృత స్తాయి సమావేశంలో భాగంగా "బాబు సూరిటీ మోసం గ్యారంటీ" కార్యక్రమంలో పాల్గొన్న మాజీ శాసన సభ్యులు శ్రీ గంగుల బ్రిజేంద్రరెడ్డి గారు.ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నంద్యాల జిల్లా అధ్యక్షులు శ్రీ కాటశాని రామ భూపాల్ రెడ్డి గారు, నంద్యాల జిల్లా పరిశీలకులు శ్రీమతి. కల్పలత రెడ్డి గారు, విజయ డైరీ డైరెక్టర్ శ్రీ గంగుల విజయసింహా రెడ్డి గారు, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ శ్రీ గంధం రాఘవ రెడ్డి గారు, వైఎస్ఆర్సిపి నాయకులు భూమా కిశోర్ రెడ్డి గారు, జెడ్పిటిసిలు, ఎంపిపిలు, ఎంపిటిసిలు, సర్పంచ్ లు, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు మరియు గంగుల అభిమానులు పాల్గొన్నారు.

# ఎన్‌డిఏకు జాతి ప్రయోజనాలే ముఖ్యం

**ఏదేశంతో అయినా ఒప్పందాల్లో ఇదే ప్రధానం**

**కాంగ్రెస్ విమర్శలను తిప్పికొట్టిన కేంద్రమంత్రి పీయూష్**




న్యూఢిల్లీ: ఎన్డీఏ ప్రభుత్వానికి జాతీయ ప్రయోజనాలే మొదటి ప్రాధాన్యత అని కేంద్ర వాణిజ్యశాఖ మంత్రి పీయూష్ గోయల్ పేర్కొన్నారు. దేశ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని సుంకాల విషయంలో ప్రధాని ఓ నిర్ణయం తీసుకుంటారని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం దేశ ప్రజల గురించి పట్టించుకోక పోవడం వల్ల బలహీనంగా మారిన దేశాన్ని బలమైన, అభివృద్ధి చెందిన దేశంగా మార్చేందుకు ప్రధాని నరేంద్ర మోదీ కృషి చేస్తున్నారన్నని తెలిపారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీపై గోయల్ తీవ్ర విమర్శలు చేశారు. కాంగ్రెస్ హయాంలో ఆ పార్టీ నేతలు జాతీయ ప్రయోజనాలకు వ్యతిరేకమైన ఇతర దేశాలతో ఒప్పందాలు చేసుకున్నారని వ్యాఖ్యానించారు. భారత్‌కు ప్రపంచంలోని ఏ దేశంతో అయినా పోటీ-పడగలిగే సామర్థం ఉందని తాము విశ్వాసిస్తున్నామన్నారు. ప్రజల ప్రయోజనాలకు అనుగుణంగా ఉంటే మాత్రమే ఏ దేశంతో అయినా వాణిజ్య ఒప్పందాలు చేసుకోవడానికి భారత్ సంసిద్ధతను వ్యక్తం చేస్తుందని గోయల్ అన్నారు. అలా కానీ పక్షంలో ఎట్టిపరిస్థితుల్లోనే ప్రపంచ దేశాలతో వాణిజ్య సంబంధాలను ఏర్పరుచుకోమని స్పష్టం చేశారు. మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత భారత్.. మారిషస్, యునైటె-డ్ అరబ్ ఎమిరేట్స్, ఆస్ట్రేలియా, స్విట్జర్లాండ్, నార్వే, యూకే వంటి దేశాలతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు చేసుకుందని గోయల్ వెల్లడించారు. ప్రస్తుతం ఈయూ దేశాల కూటమి, అమెరికా, ఒమన్, పెరూ, చిలీ సహా ఇతర అభివృద్ధి చెందిన దేశాలతోనూ వాణిజ్య సంబంధాలు కొనసాగిస్తోందని అన్నారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ భారత్‌పై 26 శాతం సుంకాలు విధిస్తానని ప్రకటించిన విషయం తెలిసిందే. యూఎస్ పరస్పర సుంకాల సస్పెన్షన్ జులై 9న ముగియనున్నందున, ఆ గడువుకు ముందే చర్చలు పూర్తి చేయాలని ఇరుదేశాలు భావిస్తున్నాయి. గడువు ఆధారంగా కీలకమైన వాణిజ్య ఒప్పందాలను ఖరారు చేసుకునేందుకు దేశం ఎప్పుడూ తొందరపడదని అన్నారు. రెండు వర్గాలకు లాభదాయకంగా ఉంటేనే అంగీకరిస్తుందన్నారు. అమెరికాతో కుదుర్చుకోనున్న ఒప్పందంలో భాగంగా భారత్ కొన్ని కీలక రంగాల్లో సుంకాల నుంచి అగ్రరాజ్యాన్ని సడలింపు కోరుతోంది. ఇందులో టెక్స్టైల్స్, రత్నాలు, ఆభరణాలు, దుస్తులు, ఎ÷-లాస్టిక్స్, రసాయనాలు, రొయ్యలు, నూనె గింజలు, ద్రాక్ష, అరటిపండ్లు వంటివి ఉన్నాయి. మరోవైపు అమెరికా కొన్ని పారిశ్రామిక వస్తువులు, ఆటోమొబైల్స్ (ముఖ్యంగా ఎలక్ట్రిక్ వాహనాలు), వైన్స్, పెట్రో కెమికల్ ఉత్పత్తులు, పాడి ఉత్పత్తులు రంగాల్లో సుంకాల సడలింపు కోరుతోంది. అయితే ఈ సడలింపులను ఆమోదిస్తే, మన దేశంలో రైతుల ప్రయోజనాలు దెబ్బతింటాయనే ఆందోళన ఉంది. ఇది రాజకీయంగా సున్నిత అంశమైనందున, వ్యవసాయ ఉత్పత్తులపై సుంకం మినహాయింపులకు భారత్ ససేమిరా అంటోంది. వాణిజ్య చర్చల నిమిత్తం ఇటీవల అమెరికా వెళ్లిన భారత బృందం తిరిగివచ్చింది. దీంతో అమెరికా-భారత్ మధ్య ఈనెల 9లోగా మధ్యంతర వాణిజ్య ఒప్పందం కుదిరే అవకాశం ఉన్నట్లు- తెలుస్తోంది.

## డెడ్ అయిన పార్టీ డెడ్‌లైన్లు పెట్టడమేంటి?

### కెటిఆర్ వ్యాఖ్యలపై మండిపడ్డ సీతక్క



హైదరాబాద్:కేటీఆర్ గుర్తింపు సమస్యతో బాధపడుతున్నాడని, ఏం మాట్లాడుతున్నారో ఆయనకే అర్థం కావడం లేదని మంత్రి సీతక్క వ్యాఖ్యానించారు. అసెంబ్లీ లో చర్చిద్దాం రా అంటే...ప్రెస్ క్లబ్ కు రమ్మనడం ఏంటని మంత్రి సీతక్క సెటైర్ వేశారు. మంత్రి సీతక్క ప్రజా భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి విసిరిన సవాల్‌కు కేటీ-ఆర్ స్పందించిన తీరుపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి విసిరిన సవాల్ కు కేటీ-ఆర్ కు అర్థం కానట్లు- ఉందని, విదేశాలలో ఉన్న కేటీఆర్ తెలంగాణకు వచ్చినట్లు- చెప్పేందుకే ప్రెస్ మీట్ పెట్టినట్టుగా ఉందన్నారు. ప్రజలు ఎమ్మెల్యేలుగా ఎన్నుకున్నది ప్రెస్‌క్లబ్ లో చర్చించడానికి కాదని, అసెంబ్లీలో చర్చించ మంటే.. ప్రెస్ క్లబ్ కు రావాలని కోరడం ఏంటని ఆమె అన్నారు. 72 గంటల డె÷-లడైన్ అంటూ అర్థం పర్థం లేని మాటలు మాట్లాడుతున్నాడని, డెడ్ అయిన పార్టీ డెడ్ లైన్ పెట్టడం విడ్డూరంగా ఉందని, నీ సొంత చెల్లే ..నిన్ను నాయకునిగా గుర్తించడం లేదని, ప్రతిపక్ష నాయకుడు అసెంబ్లీ కి రాడా... సమస్యల పై చర్చిందాం రా అంటే భయమెందుకు అని ఆమె ప్రశ్నించారు.



## పంచలింగాల గ్రామం కర్నూల్ మండలం ఎంఆర్పిఎస్ జెండా

ఆవిష్కరణ గత 31 సంవత్సరంలో అట్టడుగు అడుగుతున్న దారుణంగా అణిచివేయబడుతున్న తరుణంలో 1994 జులై 7న ఎమ్మార్పీఎస్ ప్రకాశం జిల్లాలో ఈదుముడి గ్రామంలో కొంతమంది మేధావుల్లో మందకృష్ణ మాదిగ గారు కొమ్మూరి కనకరావు కృపాకర్ మాదిగ ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ మరి కొంతమంది కలిసి 1994 7 జులై 7న జెండావిష్కరణ చేసి మాదిగలకు పెద్దది ఎక్కువ ఏర్పడి వర్గీకరణ కోసం 30 సంవత్సరాలు సుదీర్ఘంగా పోరాడిన మాదిగలు ఎంతో మంది కుల సంఘ నాయకులు పోరాటంలో అసలు భాషలు అందుకు ప్రజలు మాదిగలు ఈ వర్గీకరణ మాదిగలకు వచ్చినందుకు మందకృష్ణ మాది గారికి ఆయన పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ పంచలింగాల గ్రామం నుండి ఎంఆర్పిఎస్ ఉద్యమానికి జెండాకు పంచలింగాల గ్రామంలో గ్రామ పెద్దలు గ్రామ సర్పంచ్ గారు కృష్ణ యాదవ్ గారు వచ్చి మాదిగలకు నా వంతుగా నేను సాయం చేస్తానని ఎమ్మార్పీఎస్ జెండాకు పూలు మాలవేసి స్వాగతం పలికారు అలాగే గ్రామ ప్రజలు పెద్దలు గాలి రాజు ముప్పసాని సుధాకర్ మాదిగ బాబు ఎం రాజు రాజేష్ భాస్కర్ డేవిడ్ సత్యానందం ఎం తిక్కరాజు ఇర్మియ మొదలగువారు జెండా ఆవిష్కరించి శుభాకాంక్షలు చెప్పారు జై ఎంఆర్పిఎస్

## దార్శనిక ప్రణాళికలతో స్వర్ణాంధ్ర సాకారానికి గట్టి పునాదులు..

**శాఖలవారీగా వృద్ధికి అవకాశమున్న అంశాలతో జిల్లా, నియోజకవర్గ ప్రణాళికలు**

**వనరులు, బలాలు, సవాళ్లు ఆధారంగా రూపకల్పన**

**2047 నాటికి రూ. 18.23 లక్షల కోట్ల జిల్లా స్థూల ఉత్పత్తి లక్ష్యం**

**పశు సంవర్ధక, ఉద్యాన, ఎంఎస్ఎంఈ, పర్యాటకంపై ప్రత్యేక దృష్టి**

**క్వాంటం వ్యాలీ అనుబంధ కార్యకలాపాలపైనా చొరవ**

**జిల్లా దార్శనిక ప్రణాళిక యూనిట్ ఛైర్మన్ సత్యకుమార్ యాదవ్**

**విజయవాడ:** ఎన్టీఆర్ జిల్లాను పారిశ్రామికంగా అభివృద్ధి చేసే విధంగా కార్యాచరణ సిద్ధం చేస్తున్నామన్నారు. నియోజకవర్గాల వారీగా ఉన్న వనరులను గుర్తించేలా టీంలను ఏర్పాటు-చేస్తున్నామని చెప్పారు. అభివృద్ధి కాంక్షకులుగా ఉన్న వారిని గుర్తించి.. వారి సలహాలను తీసుకుంటామన్నారు. స్వర్ణాంధ్ర నిర్మాణానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని మంత్రి వెల్లడించారు. అగ్రికల్చరల్, ఇండస్ట్రీయల్, సర్వీస్ సెక్టార్లపై ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు. చిరు వ్యాపారులు ఆర్థికంగా ఎదిగేందుకు అవసరమైన చేయూతను ఇస్తామని ప్రకటించారు. ఏటా లక్ష్యాలను నిర్దేశించుకుని.. వాటిని సాకారం చేసే దిశగా అడుగులు వేస్తామని స్పష్టం చేశారు. కృష్ణా తీర ప్రాంతాలను పర్యాటక ప్రదేశాలుగా అభివృద్ధి చేస్తామని చెప్పారు. గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయ ఆధారిత నియోజకవర్గాలలో వ్యవసాయం, పరిశ్రమలు నెలకొల్పడంపై శ్రద్ధ పెడుతున్నామని అన్నారు. బ్యాంకుల నుంచి సబ్సీడీ రుణాలు ఇప్పించి.. వారు ఆర్థికంగా నిలబడేలా చేస్తామని తెలిపారు. రాష్ట్రంతో పాటు-, ఇతర రాష్ట్రాల పారిశ్రామికవేత్తలు ఈ ప్రాంతాలలో పరిశ్రమల ఏర్పాటుకు ముందుకు వచ్చేలా అనుమతులను సరళతరం చేస్తామని మంత్రి అన్నారు. మైనింగ్‌పై కూడా ప్రత్యేక దృష్టి పెట్టి.. అవసరమైన అనుమతులు ఇస్తామని అన్నారు. పర్యాటక ప్రదేశాల సందర్శనకు ప్రజలు ఆసక్తి చూపుతున్నారని.. అందుకే జిల్లాలో ఆయా ప్రదేశాలను ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి చేసి ప్రజలు తిలకించేలా సౌకర్యాలు కల్పిస్తామన్నారు. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేలా చేస్తామన్నారు మంత్రి. కొండపల్లి బొమ్మల ఖ్యాతిని మరింత పెంచడంతో పాటు-కళాకారులను ప్రోత్సహిస్తామని అన్నారు. అమరావతి నుంచి అనేక ప్రధాన ప్రాంతాలకు వెళ్లేలా ప్రధాన రహదారులు అనుసంధానం చేస్తామన్నారు. త్వరలోనే ఎక్స్ ప్రెస్ హైవే కూడా వస్తున్న నేపథ్యంలో పరిశ్రమల ఏర్పాటుకు చర్చలు చేస్తున్నట్లు చెప్పుకొచ్చారు. ప్రతీ అంశాన్ని పరిగణలోకి తీసుకుని అన్ని విధాలా ఎన్టీఆర్ జిల్లాను అభివృద్ధి చేసేలా కార్యాచరణ సిద్ధం చేశామన్నారు. ఈ సమావేశంలో నియోజకవర్గాల వారీగా చర్చించామని.. తప్పకుండా త్వరలోనే ఫలితాలను అందరూ చూస్తారని మంత్రి సత్యకుమార్ పేర్కొన్నారు. వికసిత్ భారత్‌లో స్వర్ణాంధ్రకు కీలకభాగస్వామ్యం లక్ష్యంగా అందుబాటు లో ఉన్న వనరులు, బలాలు, సవాళ్లు ఆధారంగా ఎన్‌టీఆర్ జిల్లా, నియోజకవర్గాల దార్శనిక కార్యాచరణ ప్రణాళికల ముసాయిదాలను తయారు చేశామని.. 2047 నాటికి రూ. 18.23 లక్షల కోట్ల జీడీడీపీని లక్ష్యంగా నిర్దేశించుకున్నట్లు జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి, జిల్లా దార్శనిక కార్యాచరణ ప్రణాళిక యూనిట్ ఛైర్మన్ సత్యకుమార్ యాదవ్ అన్నారు. శనివారం ఇన్‌ఛార్జ్ మంత్రి సత్యకుమార్ యాదవ్ అధ్యక్షతన జిల్లా, నియోజకవర్గ దార్శనిక ప్రణాళికలు, స్వర్ణాంధ్ర పీ4 ఫౌండేషన్‌పై కలెక్టరేట్ సమావేశ మందిరంలో సమీక్షా సమావేశం జరిగింది. ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాత), గద్దె రామ్మోహన్, కొలికపూడి శ్రీనివాసరావు, బోండా ఉమామహేశ్వరరావు, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కె.పట్టాభిరామ్, కేడీసీసీ ఛైర్మన్ నెట్టెం రఘురామ్, జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ఎం తదితరులు పాల్గొన్నారు. జిల్లా ప్రణాళికపై కలెక్టర్ లక్ష్మీశ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇవ్వగా ఏడు నియోజకవర్గాలకు సంబంధించిన ప్రణాళికలను ఆయా నియోజకవర్గాల ప్రత్యేక అధికారులు వివరించారు. ఈ సందర్భంగా వ్యవసాయ, పారిశ్రామిక, సేవా రంగాల్లో వృద్ధికి అవకాశమున్న అంశాలు, కీలక ప్రగతి సూచికలు, పర్యాటక రంగ అభివృద్ధి, ఫుడ్ ప్రాసెసింగ్, జీరో బడ్జెట్ నేచురల్ ఫార్మింగ్, ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్స్ (ఎఫ్‌పీవోలు), వ్యవసాయ యాంత్రీకరణ తదితరాలపై చర్చించి, ప్రణాళికల్లో చేర్చాల్సిన అంశాలపై దిశానిర్దేశర చేశారు. జిల్లాలో సగటున 18.5 శాతం వార్షిక వృద్ధి సాధనకు కార్యాచరణపై సూచనలు చేశారు.

అనంతరం మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ సుపరిపాలనలో కీలక అధ్యాయం పీ4 అని.. స్వర్ణాంధ్ర లక్ష్యాలకు అనుగుణంగా ప్రణాళికల రూపకల్పన జరిగిందని.. వీటిని సరైన కార్యాచరణతో అమలుచేసేందుకు ఎప్పటికప్పుడు సమీక్షా సమావేశాలు నిర్వహించనున్నట్లు- తెలిపారు. 2023-24లో జిల్లా తలసరి ఆదాయం రూ. 3,21,651 కాగా దీన్ని 2028-29 నాటికి రూ. 6,38,946కు, 2047-48 నాటికి రూ. 62,88,851కు చేర్చాలని లక్ష్యంగా నిర్దేశిరచుకున్నట్లు వివరించారు. నియోజకవర్గాల స్థూల ఉత్పత్తి, విలువ జోడింపులను పెంచడం ద్వారా జిల్లా అభివృద్ధి సాధ్యమవుతుందని.. ఇది స్వర్ణాంధ్రకు దోహద పడుతుందన్న ఉద్దేశంతో ఎక్కడా లేని విధంగా నియోజకవర్గాల దార్శనిక ప్రణాళిక యూనిట్లను గౌరవ ముఖ్యమంత్రి ప్రారంభించారన్నారు. స్వల్ప, మాధ్యమిక, దీర్ఘకాలిక లక్ష్యాలను నిర్దేశిరచుకోవడం జరిగిందని.. వాటిని చేరుకునేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు, అభివృద్ధి ఆకాంక్షితులు సమన్వయంతో పనిచేయనున్నట్లు- వివరించారు. క్వాంటం వ్యాలీ అనుబంధ కార్యకలాపాలతో పాటు ఆధ్యాత్మిక, ఎకో, నదీ పర్యాటకంపై ప్రత్యేకంగా దృష్టిసారించినట్లు- తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలను అనుసంధానం చేసుకుంటూ, సద్వినియోగం చేసుకొని లక్ష్యాల సాధనకు కృషిచేయనున్నట్లు- తెలిపారు. ఇది తొలి అడుగు మాత్రమేనని.. ప్రగతిపై నిరంతర మదింపు ఉంటుందని మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. యువత సుస్థిర ఉపాధి అవకాశాలు పొందేందుకు నైపుణ్యాభివృద్ధి కీలకమని.. ఆటోనగర్‌లో ఆటోమొబైల్ నైపుణ్య శిక్షణ కేంద్రం ఏర్పాటు- చాలా ముఖ్యమని ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. నగరంలో కొత్తగా వివిధ ప్రాంతాల్లో ఈట్ స్ట్రీట్‌లు ఏర్పాటు చేయాల్సిన అవసరముందన్నారు.

## మునగ సాగుతో రైతు ఆర్థిక బాసట

విజయవాడ: ప్రస్తుత పరిస్థితుల్లో మునగ సాగుతో రైతులకు మెరుగైన ఆదాయం లభిస్తుందని.. ఈ నేపథ్యంలో అన్నదాతలు ఉపాధి హామీ పథకం సహాయంతో మునగసాగు చేపట్టి, ఆర్థికంగా ఎదగాలని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సూచించారు. కలెక్టర్ లక్ష్మీశ శనివారం నందిగామ మండలం, సోమవారం గ్రామంలో ఓ రైతు పొలంలో మునగ విత్తనాలు నాటి రెండు వరుసల్లో మునగ పంట పెంపకం పద్ధతికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ మునగ సాగును ప్రధాన పంటగా లేదా పొలం గట్ల వెంబడి చుట్టూ అంతర పంటగా చేపట్టవచ్చని తెలిపారు. ప్రత్తి, మిరప, మొక్కజొన్న, కూరగాయలు పండించే రైతులు వారి పొలం చుట్టూ రెండు వరుసల్లో ఎకరానికి 190 మొక్కలు నాటితే ఉపాధి హామీ పథకం నుంచి రెండేళ్లకుగాను పూర్తి ఉచితంగా రూ. 31 వేల ఆర్థిక సహాయం అందుతుంద న్నారు. ఈ మొక్కల ద్వారా దాదాపు రూ. 1,50,000 అదనపు ఆదాయం పొందొచ్చన్నారు. ఎకరంలో మునగను ప్రధాన పంటగా సాగుచేస్తే 448 మొక్కలకుగాను ఉపాధి హామీ పథకం నుంచి రెండేళ్లకు రూ. 94,275 ఆర్థిక సహాయం అందుతుందని వివరించారు. దీనిద్వారా ఎలాంటి పెట్టు-బడి లేకుండా రూ. 2.60 లక్షల నుంచి రూ. మూడు లక్షల వరకు ఆదాయం పొందొచ్చన్నారు. పూర్తి వివరాలకు ఎంపీడీవో/???పాధి హామీ ఏపీవో, గ్రామ సచివాలయ హార్టికల్చర్ అసిస్టెంట్, అగ్రికల్చర్ అసిస్టెంట్, ఫీల్డ్ అసిస్టెంట్‌ను సంప్రదించవచ్చని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. కార్యక్రమంలో డ్వామా పీడీ ఎ.రాము, ప్లాంటేషన్ మేనేజర్ కె.ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

### టెక్సాస్‌లో భారీ వర్షాలతో వరదలు

**24మంది మృతి ..30మంది బాలికల గల్లంతు**

న్యూయార్క్:అమెరికాలోని టెక్సాస్ రాష్ట్రంలో గత కొన్ని రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో వరదలు సంభవించాయి. టెక్సాస్ రాష్ట్రంలో భారీ వర్షాలు కురవడంతో నదులు ప్రమాద స్థాయిని దాటి ప్రవహిస్తున్నాయి. టెక్సాస్ వరదలు ముంచెత్తడంతో ప్రజలు విలవిలలాడి పోతున్నారు. భారీ వరదలు విలయతాండవం సృష్టించడంతో 24 మంది మృతి చెందారు.

30 మంది బాలికలు గల్లంతైనట్టు సమాచారం. పోలీసులు, రెస్క్యూ సిబ్బంది గల్లంతైన వారి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. గ్వాడాలు పే నది ఉప్పొంగ ప్రవహిస్తుండడంతో లోతట్టు- ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. ఈ ప్రకృతి విపత్తులో ఇప్పటివరకు 24 మంది ప్రాణాలు కోల్పోగా.. మరో 20 మందికి పైగా బాలికలు గల్లంతయ్యారు. వీరికోసం రెస్క్యూ సిబ్బంది ముమ్మరంగా గాలిస్తున్నారు. వర్షాల కారణంగా హంట్ ప్రాంతంలోని గ్వాడాలుపే నది ఉప్పొంగి ప్రవహిస్తోంది. దీంతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. అనేక నివాసాలు నీట మునిగాయి. వీధుల్లోకి భారీగా వరద నీరు చేరింది. ఇప్పటి వరకు 24 మంది మృతి చెందినట్లు స్థానిక అధికారులు ధ్రువీకరించారు. వరదల్లో చిక్కుకున్న దాదాపు 200 మందికి పైగా ప్రజలను రక్షించారు. గ్వాడాలుపే నదీ తీరంలో ఉన్న ప్రముఖ క్రిస్టియన్ క్యాంప్‌లో వేసవి శిక్షణాశిబిరం నిర్వహిస్తున్నారు.

## వైసిపి నిర్వహిస్తున్న నంద్యాల నియోజక వర్గ విస్తృత స్థాయి సమావేశం.. ..బాబు ష్యూరిటీ - మోసం గ్యారంటీ..


**..నంద్యాల**

జిల్లా అధ్యక్షులు కాటసాని.రాంభూపాల్ రెడ్డి అధ్యక్షతన సూరజ్ గ్రాండ్ లో జరుగుతున్న సమావేశం నుంచి అర్ధాంతరంగా బయటకు వెళ్లి పోయిన ప్రముఖ వైసిపి నేతలు....బాబు షూరిటీ- మోసం గ్యారెంటీ కార్యక్రమంలో వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శితో పాటు ముగ్గురు కౌన్సిలర్లు అలక..!!.ఈ సమావేశంలో కొంత మందికి మాత్రమే సముచిత స్థానం కల్పించిన నంద్యాల మాజీ ఎమ్మెల్యే శిల్పా రవి చంద్ర కిశోర్ రెడ్డి..!!.సముచిత స్థానం లభించని నాయకులు అర్ధాంతరంగా సమావేశం నుంచి బయటికి వెళ్లిపోయినట్లు తెలుస్తోంది..!!..ప్రతి పక్షంలో ఉన్నప్పుడే నాయకులను,కార్యకర్తలను పట్టించుకొని మాజీ ఎమ్మెల్యే రవిచంద్ర కిషోర్ రెడ్డిపై కినుక వహించిన వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి..!!.ప్రతి పక్ష నాయకుడు మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం కల్పించి,వారికి అండగా ఉండాలని చెబుతుంటే,నంద్యాల నియోజక వర్గంలో మాత్రం అందుకు భిన్నంగా మాజీ ఎమ్మెల్యే శిల్పా రవి వ్యవహరిస్తున్నారని వైసిపి వర్గాల్లో గుసగుసలు వినిపిస్తున్నాయి..!!..ఇప్పుడే ఇలా ఉంటే, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసిపి పార్టీ గమ్యం ఏంటో అర్థం కాని స్థితి నంద్యాల నియోజక వర్గంలో నెలకొంది..??..గేరు మార్చి రూటు మార్చేందుకు సంసిద్ధమైన జిల్లా ప్రధాన కార్యదర్శి మరియు ముగ్గురు కౌన్సిలర్ లతో పాటు మరికొంత మంది వైసిపి నేతలు..!!..నంద్యాల మాజీ ఎమ్మెల్యే శిల్పా రవి చంద్ర కిశోర్ రెడ్డి పట్టించుకోకపోవడం వల్ల మరికొంత మంది నాయకులు పార్టీ మారే ఆలోచనలో ఉన్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం..!!

# మసూద్ అజహార్, హాఫీజ్ సయీద్‌లు ఎక్కడ ?

లాహోర్:మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాది, జైషే మహ్మద్ ముఠా అధినేత మసూద్ అజార్, లష్కరే తోయిబా చీఫ్ హాఫీజ్ సయీద్‌లు ఎక్కడున్నారో చెప్పాలని ఆ దేశ మాజీ మంత్రి, పాకిస్థాన్ పీపుల్స్ పార్టీ అధినేత బిలావల్ భుట్టో అన్నారు. వీరు పాకిస్థాన్‌లో స్వేచ్ఛగా తిరుగుతున్నారని భారత్ ఎన్నిసార్లు చెబుతున్నా.. పాక్ మాత్రం దాన్ని అంగీకరించట్లేదు. తాజాగా బిలావల్ భుట్టో కూడా మరోసారి అబద్ధాలతో ముందుకు వచ్చి అమాయకత్వం నటించారు. మసూద్ ఎక్కడున్నాడో తమకు తెలియదని అంటున్నారు. అతడు పాక్‌లో ఎక్కుడున్నాడో భారత్ చెబితే సంతోషంగా అరెస్టు చేస్తామంటూ వ్యంగ్యంగా మాట్లాడారు. ఓ అంతర్జాతీయ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో బిలావల్ భుట్టో ఈ వ్యాఖ్యలు చేశారు. హాఫీజ్ సయీద్ స్వేచ్ఛగా తిరుగుతున్నాడంటూ వస్తున్న వార్తలు అవాస్తవం. అతడు పాక్ కస్టడీలోనే ఉన్నాడు. ఇక, మసూద్ అజార్ విషయానికొస్తే అతడు ఎక్కుడున్నాడో మేం గుర్తించలేకపోతున్నాం. అరెస్టు చేయలేకపోతున్నాం. గతంలో జరిగిన కొన్ని ఘటనలను గుర్తుచేసుకుంటే.. బహుశా అతడు అఫ్గానిస్థాన్‌లో ఉండి ఉంటాడని భావిస్తున్నాం. ఒకవేళ అతడు పాక్ గడ్డ పైనే ఉన్నట్లు- భారత ప్రభుత్వం మాకు కచ్చితమైన సమాచారం ఇస్తే.. మేం సంతోషంగా అతడిని అరెస్టు చేస్తాం. కానీ, న్యూదిల్లీ ఆ వివరాలు ఇవ్వదని అంటూ భుట్టో ఆరోపణలు చేశారు. ఇటీవల జమ్మూకశ్మీర్‌లో జరిగిన పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ 'ఆపరేషన్ సిందూర్ ను విజయవంతంగా చేపట్టిన సంగతి తెలిసిందే. పాక్, పీఓకేలోని జైషే, లష్కరే ఉగ్ర స్థావరాలే లక్ష్యంగా భీకర దాడులకు పాల్పడింది. ఈ దాడుల్లో ఉగ్రముఠాల ప్రధాన కార్యాలయాలు ధ్వంసమయ్యాయి. అంతేకాదు.. భారత్ దాడుల్లో తమ కుటుంబంలో 10 మంది చనిపోయారని మసూద్ అజార్ చెప్పినట్లు వార్తలు వచ్చాయి. ఈ పరిణామాల వేళ.. భుట్టో తాజాగా చేసిన వ్యాఖ్యలు దాయాది ద్వంద్వవైఖరికి అద్దం పడుతున్నాయి. పాక్ కేంద్రంగా పనిచేస్తున్న జైషే మహ్మద్ ఉగ్ర ముఠా అధినేత అయిన మసూద్.. భారత్‌లో పలు భీకర దాడులకు సూత్రధారి. 1995లో భారత్ అతడిని అరెస్టు చేసింది. అయితే, 1999లో కొందరు ఉగ్రవాదులు విమానాన్ని హైజాక్ చేసి అతడిని విడిపించుకున్నారు. ఆ తర్వాత అతడు జైషేను స్థాపించాడు. 2001లో పార్లమెంట్‌పై జరిగిన ఉగ్రదాడి, 2008లో ముంబయిలో జరిగిన బాంబు పేలుళ్లలోనూ ఇతడి ప్రమేయం ఉంది. 2019లో మసూద్‌ను ఐరాస అంతర్జాతీయ ఉగ్రవాదిగా ప్రకటించింది. అయినా అతడిని అప్పగించడంలో పాక్ మెలికలు పెడుతునే ఉంది.

# రజనీ సినిమాలో గెస్ట్ రోల్ కోసం ముంబై తారల ఆసక్తి




సౌత్ హీరోలు నార్త్‌లో సిసినిమాలు చేయాలనుకోవం కామన్. అయితే ఇప్పుడు ముంబయి స్టార్ హీరోలు దక్షిణాది చిత్రాల్లో వర్క్ చేసేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. సల్మాన్, అమితాబ్, సైఫ్, అక్షయ్, అజయ్ దేవగన్ స్టార్స్ టాలీవుడ్ తెరంగేట్రం జరిపోయింది. కానీ వీరంతా వివిధ స్టార్స్‌తో వర్క్ చేశారు. కానీ కేవలం ఒక్క రజనీకాంత్ కోసం నార్త్ స్టార్ హీరోలు క్యూ కట్టడమంటే మామూలు విషయం కాదు. ఒకప్పుడు బాలీవుడ్‌లో సౌత్ హీరోలు పెద్దగా క్లిక్ అవ్వని టైంలో రజనీకాంత్ తన మార్క్ క్రియేట్ చేసి తనకంటూ ఓన్ మార్కెట్ ఏర్పాటు చేసుకున్నారు. ప్రెజెంట్ కోలీవుడ్ డబ్బింగ్ చిత్రాలతోనే హిందీ ఆడియన్స్‌ను పలకరిస్తున్నారు. రజనీ.. ఇప్పుడు బీటౌన్ స్టార్ హీరోలకు కోలీవుడ్‌లో ఐడెండిటీని క్రియేట్ చేస్తున్నాడు. వెట్టయాన్‌తో తొలిసారిగా తమిళ తంబీలను పలకరించాడు బిగ్ బి. 33 ఏళ్ల తర్వాత లెజెండరీ యాక్టర్లు తెరపై కనిపించారు. బొమ్మ బ్లాక్ బస్టర్ అయ్యింటే ఈ ఆనందం డబుల్ ఉండేది. కానీ ప్లాప్ వల్ల బిగ్ బి కనిపించినా.. ఉపయోగం లేకుండా పోయింది. ఇప్పటి వరకు సౌత్ మొహమే చూడని అమీర్ ఖాన్ రజనీకాంత్ మూవీతోనే కోలీవుడ్ ఎంట్రీ ఇస్తున్నాడు. లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో వస్తోన్న కూలీలో ఓ స్పెషల్ రోల్ చేయబోతున్నాడు. దహ అనే క్యారెక్టర్ చేస్తున్నట్లు- రీసెంట్లీ- పోస్టర్ పంచుకుంది యూనిట్. సుమారు 15 నిముషాలు కనిపించబోతున్నాడని టాక్. 1995లో వచ్చిన ఆటంక్ హి ఆటంక్ తర్వాత అంటే 30 ఇయర్స్ తర్వాత ఈ ఇద్దరు స్కీన్ర్ షేర్ చేసుకోబోతున్నారు. ఈ ఇద్దరే కాదు షారూఖ్ ఖాన్ ను కూడా రజనీ కోసం పట్టుకు రాబోతున్నాడట నెల్సన్ దిలీప్ కుమార్. జైలర్ 2లో క్యామియో రోల్ కోసం అప్రోచ్ అయ్యారని తెలుస్తోంది.




# ఐశ్వర్-అభిషేక్ బచ్చన్‌ల విడాకుల పుకార్లు



రూమర్స్‌ను మేము పట్టించుకోమన్న అభిషేక్


కొన్ని రోజులుగా అభిషేక్ బచ్చన్, ఐశ్వర్య రాయ్ విడాకులు అంటూ నానా రకాల రూమర్స్ వస్తున్నాయి. కానీ వాటిపై వీరిద్దరూ స్పందించట్లేదు. తరచూ వీరిద్దరూ వేర్వేరుగా కనిపిస్తుండటంతో ఈ రూమర్లు మరింత పెరుగుతున్నాయి. తాజాగా అభిషేక్ బచ్చన్ వీటిపై ఇన్ డైరెక్ట్ గా స్పందించాడు. సోషల్ మీడియాలో వచ్చే వాటిని మా ఇంట్లో పెద్దగా పట్టించుకోం. కేవలం వర్క్ గురించి మాత్రమే మేం డిస్కస్ చేసుకుంటాం. ఖాళీగా ఉంటే అందరం కుటుంబ విషయాలను పంచుకుంటాం. మా అమ్మ, నా భార్య బయటి విషయాలను ఇంట్లోకి అస్సలు తీసుకురారు. బయట ఎన్ని రకాల రూమర్లు వచ్చినా వారు పెద్దగా పట్టించుకోరు. రీసెంట్ గా ఇలాంటివి మా గురించి ఎక్కువగా వస్తున్నాయి అంటూ అభిషేక్ పరోక్షంగా తమ విడాకుల రూమన్స్‌పై తెలిపాడు. మా కుటుంబం అంతా చాలా సంతోషంగా ఉన్నాం. ఎలాంటి సమస్యలు లేవు. నేను ఐశ్వర్యరాయ్ ను స్విట్జర్ లాండ్ లో 1995లో ఫస్ట్ -టైమ్ కలిశాను. అప్పుడే ఆమె నాకు ఎంతో నచ్చింది. ఫస్ట్ టైమ్ మేం డిన్నర్ కు వెళ్లాం. అప్పటి నుంచే ఇద్దరి మధ్య క్లోజ్ నెస్ పెరిగింది. ఆమె వ్యక్తిత్వం అంటే నాకు ఎంతో ఇష్టం. మా నాన్నగారి సినిమాల్లో నటిస్తుందని తెలిసి ఇంకా సంతోషించాను. మెల్లిమెల్లిగా ఇద్దరం ఒకరికొకరం అర్థం అయ్యాం. మా ఇద్దరి మధ్య అప్పుడు ఎంత ప్రేమ ఉందో ఇప్పుడు కూడా అంతే ఉంది. ఎప్పటికీ మేమంతా కలిసే ఉంటాం. నా కూతురు ఆరాధ్య అంటే మాకు ఎంతో ఇష్టం. ఇప్పటికీ ఆమెకు ఫోన్ లేదు. ఆమె మా ఇంటి గౌరవాన్ని కాపాడుతోంది. ఆమె ఎదుగుదల పట్ల మేం ఎంతో సంతోషంగా ఉన్నాం. ఎప్పటికీ ఆమె వ్యక్తిత్వానికి మేం గౌరవం ఇస్తూనే ఉంటాం అని చెప్పారు అభిషేక్ బచ్చన్.

# ఓ భామ అయ్యో రామ అంటోన్న సుహాస్ ..



సినిమా సినిమాకు డిఫరెంట్ కథలను ఎంచుకుంటూ దూసుకెళ్తుతున్న కథానాయకుడు సుహాస్ తాజాగా నటిస్తున్న రొమాంటిక్ కామెడీ ఎంటర్టైనర్ 'ఓ భామ అయ్యో రామ'. మలయాళంలో జో అనే చిత్రంతో అందరి హృదయాలను దోచుకున్న నటి మాళవిక మనోజ్ ఈ చిత్రంతో తెలుగులో కథానాయికగా పరిచయమవుతోంది. రామ్ గోధ దర్శకుడు. వీ ఆర్ట్స్ పతాకంపై హరీష్ నల్ల ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రముఖ కథానాయకుడు రానా దగ్గుబాటి స్పిరిట్ మీడియా ఈ చిత్రాన్ని విడుదల చేయనుంది. జులై 11న ప్రేక్షకుల ముందుకు రాబోతున్న ఈ చిత్రం నుంచి తాజాగా మేకర్స్ థియేట్రికల్ ట్రైలర్‌ను విడుదల చేశారు.ట్రైలర్ చూస్తుంటే.. ఇదొక క్యూట్ అండ్ ఎంటర్-టైనింగ్ లవ్‌స్టోరీలా అనిపిస్తుంది. ట్రైలర్‌లోని ప్రతి ఫేమ్ కలర్‌ఫుల్‌గా ఉంది. సుహాస్ ఎంతో ఎనర్జీగా కనిపించాడు. హీరోయిన్ మాళవిక, హీరో సుహాస్ మధ్య వచ్చే సన్నివేశాలు ఎంతో వినోదాన్ని పంచాయి. ఇక ఈ చిత్రంలో దర్శకులు హరీశ్ శంకర్, మారుతి అతిథి పాత్రల్లో మెరవబోతున్నారు.

# రాజాసాబ్ ముగింపులో ప్రభాస్



కథానాయకుడు ప్రభాస్ 'ది రాజాసాబ్' చిత్రీకరణను ముగించే పనిలో ఉన్నారు. అలాగే ప్రభాస్‌తో హను రాఘవపూడి చేస్తోన్న చిత్రాన్ని చకచకా పరుగులు పెట్టిస్తున్నారు. ఇక ఇప్పుడు మరోవైపు 'స్పిరిట్'ను పట్టాలెక్కించేందుకు జోరుగా సన్నాహాలు చేసుకుంటున్నారు. 'యానిమల్' విజయం తర్వాత సందీప్ రెడ్డి వంగా తెరకెక్కిస్తున్న బహుభాషా చిత్రమిది. భద్రకాళి పిక్చర్స్ ప్రొడక్షన్స్, టీ--సిరీస్ ఫిల్మ్స్ సంస్థలు నిర్మిస్తున్నాయి. త్రిప్తి దిమ్రీ కథానాయిక. ప్రస్తుతం పూర్వ నిర్మాణ పనుల్లో ఉన్న ఈ సినిమాని సెప్టెంబరు నుంచి సెట్స్‌పైకి తీసుకెళ్లేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు- సమాచారం. ఇప్పటికే దీని కోసం ప్రభాస్ బల్క్ డేట్స్ కేటాయించినట్లు- సమాచారం ప్రస్తుతం దీనికి తగ్గట్లు-గానే పూర్వ నిర్మాణ పనుల్ని వేగవంతం చేసినట్లు తెలిసింది. హైఓల్టేజ్ కాప్ యాక్షన్ థ్రిల్లర్‌గా ముస్తాబవుతున్న ఈ సినిమాలో ప్రభాస్ శక్తిమంతమైన పోలీసు పాత్రలో కనువిందు చేయనున్నారు. దీన్ని తొమ్మిది భాషల్లో ప్రపంచవ్యాప్తంగా ఒకేసారి విడుదల చేయనున్నారు. ఈ చిత్రానికి సంగీతం: హర్షవర్ధన్ రామేశ్వర్.

# అదంతా ఉత్తిదే అని కొట్టి పారేసిన కుటుంబం



తన భర్త ఆరోగ్యం రోజురోజుకూ క్షీణిస్తోందని, దీనస్థితిలో ఉన్న తమను ఆదుకోవాలంటూ నటుడు ఫిష్ వెంకట్ భార్య సువర్ణ కోరుతున్నారు. వెంకట్ నాలుగేళ్లుగా రెండు కిడ్నీలూ చెడిపోవడంతో డయాలసిస్ ద్వారా చికిత్స పొందుతున్నారు. ప్రస్తుతం ఆయన బోడుప్పల్‌లోని ఆర్బీఎం ఆస్పత్రిలో చికిత్స తీసుకుంటున్నారు. అయితే వెంకట్ ఆరోగ్య పరిస్థితిపై నటుడు ప్రభాస్ స్పందించి రూ.50లక్షలు ఆర్థిక సాయం అందించారని వస్తున్న వార్త అవాస్తవమని ఆయన భార్య సువర్ణ తెలిపారు. ప్రభాస్‌కు ఈ విషయం తెలియక పోవచ్చుని.. తెలిస్తే తమకు తప్పకుండా సాయం చేస్తారని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సినీ పెద్దలు, దాతలు ముందుకు వచ్చి తన భర్తను కాపాడాలని కోరారు. తీవ్ర అనారోగ్యంతో టాలీవుడ్ సహాయ నటుడు ఫిష్ వెంకట్ ప్రస్తుతం కిడ్నీ సంబంధిత సమస్యలతో ఆస్పత్రిలో చికిత్స తీసుకుంటున్నారు. ఆయనకు తప్పనిసరిగా కిడ్నీ మార్పిడి చేయాల్సి ఉండగా... ఆపరేషన్‌కు రూ.50 లక్షల వరకూ ఖర్చవుతుందని వైద్యులు తెలియజేశారు. అయితే ఎవరైనా దాతలు ఉంటే సాయం చేయాలని కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు. వెంకట్ కుమార్తె సహా కుటుంబ సభ్యులు ఇప్పటికే పలుమార్లు ఆర్థిక సహాయం కోరినప్పటికీ, సినీ పరిశ్రమ నుంచి పెద్దగా స్పందన రాలేదట. కుటుంబం చేసిన విజ్ఞప్తికి గబ్బర్ సింగ్ గ్యాంగ్ (కొంతమంది సహనటులు) మాత్రమే స్పందించారని, మిగిలిన వారు ఎవరు కూడా రెస్పాండ్ కాలేదని వార్తలు వచ్చాయి. అయితే ప్రముఖ హీరో ప్రభాస్ ఫిష్ వెంకట్‌కు రూ. 50 లక్షల సాయం ప్రకటించారని స్థానిక, జాతీయ మీడియాల్లో వార్తలు వచ్చాయి.ఆపరేషన్‌కి కావల్సిన సాయం అందిస్తామని ప్రభాస్ టీం నుండి ఒకరు కాల్ చేసినట్టు జోరుగా ప్రచారాలు అయితే నడిచాయి. దీనిపై కొందరు ప్రభాస్ టీమ్‌ని వివరణ కోరగా, తాము కాల్ చేయలేదని, ఏదైన విషయం ఉంటే మీడియా ద్వారా తెలియజేస్తామని అన్నారట. దీంతో ప్రభాస్ సాయంకి సంబంధించి వచ్చిన వార్తలు అన్నీ ఫేక్ అని తేలింది. కుటుంబ సభ్యులు ఒక కిడ్నీని దానం చేయాలన్నా కూడా వారిది మ్యాచ్ కావడం లేదట. నా తండ్రి రక్తం గ్రూపు నాది మ్యాచ్ కాకపోవడంతో డాక్టర్స్ తిరస్కరించారు. నాన్న తమ్ముడి బ్లడ్ గ్రూప్ మ్యాచ్ అయినా కూడా ఆయనకు పలు అనారోగ్య సమస్యలు ఉన్నాయి. దాతలు ఎవరైనా ఉన్నారేమోనని డోనర్ సంస్థలను సంప్రదిస్తున్నాం అని కుటుంబ సభ్యులు తెలియజేశారు. ఫిష్ వెంకట్ విలన్, హాస్య పాత్రలతో ప్రేక్షకులకి మంచి వినోదాన్ని పంచారు.. గబ్బర్ సింగ్, బన్నీ, దిల్, నాయక్, అత్తారింటికి దారేది, డీజే టిల్లు, అదుర్స్, ఢీ, మిరపకాయ్ వంటి హిట్ సినిమాలలో నటించి మంచి పేరు తెచ్చుకున్నారు. ఇటీ-వల ఆహాలో రిలీజ్ అయిన 'కాఫీ విత్ ఎ కిల్లర్' మూవీలో కూడా నటించి అలరించారు. అలాగే, 'మా వింత గాధ వినుమా' మూవీలో కనిపించి సందడి చేశారు.

# హీరోగా వస్తున్న టూరిస్ట్ ఫ్యామిలీ డైరెక్టర్



టూరిస్ట్ ఫ్యామిలీ సినిమాతో మొదటి చిత్రంతోనే బ్లాక్ బస్టర్ అందుకున్నాడు దర్శకుడు అభిషన్ జీవింత్. శశి కుమార్, సిమ్రాన్ ప్రధాన పాత్రల్లో వచ్చిన ఈ చిత్రం తమిళంలో రూ.100 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. అయితే ఈ సినిమా తర్వాత అభిషన్ మరో సినిమాను తెరకెక్కిస్తాడు అనుకుంటే హీరోగా ఎంట్రీ ఇవ్వబోతున్నాడు. ఇందుకు సంబంధించిన వార్తలు ప్రస్తుతం వైరల్‌గా మారాయి. అభిషన్ హీరోగా అరంగేట్రం చేయబోతున్న ఈ సినిమాకు 'కరెక్టెడ్ మచ్చి' అనే టైటిల్ పెట్టినట్లు తెలుస్తుంది. ఇందులో మలయాళ నటి అనస్వర రాజన్ హీరోయిన్‌గా నటించబోతున్నట్లు- సమాచారం. అభిషన్ జీవింత్ 'టూరిస్ట్ ఫ్యామిలీ' సినిమాలో ఒక చిన్న పాత్రలో నటించిన విషయం తెలిసిందే. చేసింది చిన్న పాత్రే అయిన తన నటనతో అందరిని మెప్పించాడు. అయితే ఇప్పుడు పూర్తిస్థాయి నటుడిగా మారుతుండడంతో ఈ ప్రాజెక్ట్‌పై మంచి అంచనాలు ఏర్పడ్డాయి. 'కరెక్టెడ్ మచ్చి' సినిమాకు టూరిస్ట్ ఫ్యామిలీ చిత్రానికి కో-డైరెక్టర్‌గా పనిచేసిన అభిషన్ సహచరుడు దర్శకత్వం వహించనున్నారని టాక్. ఈ ప్రాజెక్ట్ ప్రారంభ దశలో ఉందని, త్వరలో అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉందని సమాచారం. అనస్వర రాజన్ సూపర్ శర, థగ్స్, రేఖచిత్రం, పైంకిలి వంటి చిత్రాలతో గుర్తింపు పొందింది.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,